ప్రజాశక్తి

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు | ప్రకాశం | బాపట్ల

మంత్రులకు ర్యాంకులు

- ఐదో స్థానంలో స్వామి..
- 13వ స్థానంలో గొట్టిపాటి

మంత్రులు స్వామి, గొట్టిపాటి, అనగాని (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మంత్రుల పనితీరుపై సిఎం చంద్రబాబు ర్యాంకులు ప్రకటించారు. మంత్రులకు అప్పగించిన శాఖల్లో పనితీరు, ఫైళ్ల క్లియరెన్సుల ఆధారంగా ఈ ర్యాంకులు వెల్లడించారు. జిల్లాకు చెందిన మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామికి ఐదో స్థానం లభించింది. సాంఘిక సంక్షేమశాఖలో ఆయన తన సత్తా చాటుకున్నారు. దస్త్రాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించినందున ఈ ర్యాంకు దక్కింది. ఇక బాపట్ల జిల్లాకు చెందిన విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు 13వ స్థానం లభించింది. విద్యుత్‌శాఖ సంక్లిష్టమైనది. శాఖాపరంగా ఫైళ్లు కూడా ఎక్కువగానే ఉంటాయి. అయితే ఆయన కూడా వీలైనంత మేరకు ఫైళ్లను క్లియర్ చేయడంతో 13వ స్థానంలో ఉన్నారు. ఇటీవల విద్యుత్ ఒప్పందాలు, ప్రాజెక్టుల కోసం రిలయన్స్ వంటి పెద్దసంస్థలతో అంగీకారాల్లో విద్యుత్‌శాఖా మంత్రిగా ఆయన తన వంతు పాత్ర పోషించారు. బాపట్ల జిల్లాకు చెందిన మరో మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు 21వ స్థానం లభించింది. రెవెన్యూశాఖపరంగా ఫైళ్ల క్లియరెన్సు అంతసులువుగా ఉండదు. దీంతో ఆయన ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. అందుకే ర్యాంకుల్లో దాని ప్రభావం చూపిందని భావిస్తున్నారు.

గ్రానైట్ రంగ సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేజీ 8

పిడిఎఫ్ నేత లక్ష్మణరావును గెలిపించుకోవాలి

సిఐటియు పిలుపు పేజీ 8

తాగునీటి కోసం

రూ.5 వేల కోట్లు అవసరం

- తాజాగా గ్రామీణ నీటిసరఫరా విభాగం ప్రణాళికలు
- వెలిగొండ, రామతీర్థం, గుండ్లకమ్మతో పాటు
- దర్శి వద్ద కొత్త పథకాలు
- ఈ పాటికే అనేక పథకాల నిర్వహణ సక్రమంగా లేక నీళ్లివ్వలేని పరిస్థితి

పిసిపల్లి, జంగాలపల్లిలో బుధవారం నిర్వహించిన వాటర్ షెడ్ యాత్ర (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

తాగునీటి కోసం మళ్లీ కొత్త పథకాలు తెరపైకి వచ్చాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పాలకుల అభిప్రాయాలకు అనుగుణంగా పథకాలను రూపకల్పన చేయడంలో అధికారులు సఫలీకృతులవుతున్నారు. కొత్త పథకాలు రావడం.. మళ్లీ పాలకులు మారగానే అవి మరుగున పడటం జరుగుతోంది. ఇప్పుడు తాగునీటి విషయంలో ఇదే జరిగింది. ఇప్పటికే ఉన్న అనేక పథకాలు నిర్వహణ లోపంతో మూలనపడ్డాయి. పథకాల లక్ష్యాల మేరకు గ్రామాలకు తాగునీరు ఇవ్వలేకపోతున్నాయి. అవినీతికి చాలా పథకాలు వృథాగా పోయాయి. నీళ్లివ్వకుండానే పైపుల లీకేజీలు, రిజర్వాయర్ల కట్టలు పగిలిపోవడం వంటివి చూశాం. పుల్లలచెరువు ప్రాంతంలోని ముటుకుల తాగునీటి పథకం ఈ కోవకే వస్తుంది. కనిగిరి ప్రాంతంలో ఫ్లోరిన్ పీడిత ప్రాంతాలకు ప్రతిపాదించి చేపట్టిన అనేక పథకాలు ఆశించిన స్థాయిలో ఫలితాలను ఇవ్వలేదు. ఎమ్మెల్యేలు సమర్థవంతంగా దృష్టి సారించి రూపొందించిన పథకాలు మాత్రం ఆయా ప్రాంతాలకు తాగునీరు ఇవ్వగలుగుతున్నాయి. మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి రామతీర్థం నుంచి పైపులైను ద్వారా కందుకూరు పట్టణానికి తాగునీటికి తీసుకుపోవడంలో సఫలమయ్యారు. గుండ్లకమ్మ నుంచి పైపులైను ద్వారా ఒంగోలుకు తాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే దామచర్ల చేపట్టిన భారీ కార్యక్రమం మధ్యలోనే ఆగిపోయింది. దాన్ని తర్వాత పాలకులు కొనసాగించలేకపోయారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక జలజీవన్ మిషన్‌పై సమీక్ష చేశారు. సగంలోనే ఈ పథకం ఆగిపోయింది. కేంద్రం నిధులు ఇస్తే దీన్ని చేపట్టారు. అయితే ఇంటింటికీ కుళాయి వేయడం ఈ పథకం లక్ష్యం. నీటి లభ్యత లేకుండా కుళాయి వేసినా ఫలితం లేనందున నత్తనడకనే సాగింది. ఇప్పుడు మళ్లీ నాలుగు ప్రాంతాల నుంచి కొత్త పథకాలు చేపట్టి తాగునీరు అందించాలనే ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం రూ.5 వేల కోట్ల వరకూ అవసరమవుతాయని అంచనా వేశారు. ఈ నిధులు కేంద్రం ▶ 2లో

'చంద్రబాబు' స్థలం కబ్జా కేసులో

తవ్వేకొద్దీ అక్రమాలెన్నో!

- తొమ్మిదన్నర సెంట్ల స్థలాన్ని ముక్కలు చేసి..
- అక్రమ రిజిస్ట్రేషన్లు
- 2009లోనే వెలుగుచూసినా..
- పట్టించుకోని తెలుగుదేశం పార్టీ
- ఆ పార్టీ నేతలు సీరియస్‌గా తీసుకోకపోవడంతో
- పెట్రేగిపోయిన అక్రమార్కులు

'చంద్రబాబు' స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణానికి తెచ్చిన సిమెంటు రాళ్లు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేరు మీద ఉన్న స్థలాన్ని కబ్జా చేసిన వ్యవహారంపై విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించి సూత్రధారుల్ని 2011లో ఆరు మందిని, 2025 ఫిబ్రవరిలో 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు. బాపట్ల పట్టణం శ్రీనివాస్‌నగర్ కాలనీ, సర్వే నెంబరు 969/1 లో తొమ్మిదిన్నర సెంట్ల భూమిని బాపట్లకు చెందిన మువ్వా సుబ్బారావు ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు మీద 2000లో బాపట్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించారు. 9 ఏళ్ల అనంతరం దీనిపై కన్నేసిన భూకబ్జాదారులు ఫోర్జరీ సంతకాలతో అదే స్థలాన్ని క్రయవిక్రయాలు జరిపిన అంశాలు 2009లో వెలుగు చూసిన నేపథ్యంలో అప్పట్లోనే ఆరుగురిపై కేసు నమోదు చేసి.. నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. తొలి దశలో తెలుగుదేశం పార్టీ గానీ, అప్పటి ప్రభుత్వ యంత్రాంగం గానీ ఈ వ్యవహారాన్ని అంత సీరియస్‌గా తీసుకోకపోవడంతో భూ మాఫియా మరోసారి అక్రమ రిజిస్ట్రేషన్లకు తెరతీసింది. తొలి ప్రయత్నంలో అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడిన ముఠా వ్యవహారంపై కన్నేసిన మాఫియా.. ఈ స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ల పేరుతో క్రయవిక్రయాలు జరుపుతూ వచ్చింది. అప్పటివరకు రిజిస్ట్రేషన్ల వ్యవహారంలోనే తలమునకలై ఉన్న ఈ మాఫియా దీన్ని పకడ్బందీగా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు ప్రారంభించింది. పుర పాలక సంఘ కార్యాలయంలో ఇంటి స్థలం పన్ను వేయించారు. దాదాపు దశాబ్దన్నర కాలంగా కొనసాగుతూ వచ్చిన ఈ వ్యవహారం చివరిసారిగా కొనుగోలు చేసిన విజయవాడకు చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి దగ్గర బట్టబయలైంది. గత ఏడాది డిసెంబర్ 12న భూ కబ్జాదారుల నుండి చల్లపల్లికి చెందిన చంద్రశేఖర్ ఈ స్థలాన్ని కొనుగోలు చేశారు. ఈ స్థలంపై బాపట్ల స్టేట్ బ్యాంకుకు రుణం కోసం వెళ్లిన చంద్రశేఖర్ ఈ స్థలం ముఖ్యమంత్రి చంద్రబాబు పేరు మీద ఉందని తెలుసుకున్నారు. ఒక్కసారిగా ఖంగుతిని తాను మోసపోయినట్లు గుర్తించాడు. ప్రసార మాధ్యమాల్లో విస్కృతంగా ఈ వ్యవహారం ప్రచారం జరగటంతో పార్టీ అధిష్టానం స్పందించింది. ఆగమేఘాలపై అధికారులు ▶ 2లో

ఖరీఫ్, రబీలో

తగ్గిన సాగు విస్తీర్ణం

- బాపట్ల జిల్లాలో లక్షన్నర ఎకరాల్లో తగ్గుముఖం
- గణనీయంగా తగ్గిన మిర్చి, ఆహారధాన్యాల పంటల సాగు
- పెరిగిన పాగాకు విస్తీర్ణం..
- ధర లేక రైతుల గగ్గోలు

మిర్చి పంట (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈ ఏడాది బాపట్ల జిల్లాలో రెండు సీజన్ల లోను సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. ఈ ఖరీఫ్, రబీల్లో పంటల సాగు కోసం రైతాంగం పకృతితో పోరాటం చేయాల్సి వచ్చింది.అవసరమైన సమయంలో వర్షాలు కురవక, పంట చేతికి అంది వచ్చే దశలో వర్షాలు కురిసి రైతులు బేజారెత్తారు.గత వ్యవసాయ సీజన్‌లో రైతులు సక్రమంగా వర్షాలు కురవక, పంట కాలువ ద్వారా సరిగ్గా సాగునీరందక రైతులు ఇబ్బందులు పడ్డారు.ఈ కారణంగా జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో పంటల సాగు విస్తీర్ణం తగ్గింది.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కూడా వర్షాలు కురవక పంటల సాగు కొంచెం ఆలస్యం అయింది.మొత్తంగా చూస్తే ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 3,50,689 ఎకరాలకు గాను 2,69,265 ఎకరాల్లో మాత్రమే పంటల సాగు జరిగింది.ఖరీఫ్‌లో జిల్లాలో ఎక్కువగా కృష్ణాపశ్చిమ డెల్టా పరిధిలో వరి సాగు చేస్తారు.గతేడాది వరిసాగులో ఎదురు దెబ్బలు తిన్న రైతులు ఈ ఖరీఫ్‌లో సాగుకు సిద్ధం కాకపోవడంతో జిల్లాలో వరిసాగు విస్తీర్ణం 40 వేల ఎకరాల్లో తగ్గగా,మొత్తంగా 81 వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గింది. సాధారణంగా ఫిబ్రవరి నాటికి రబీ పంటల సాగు పనులను రైతులు ముగిస్తారు.వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం రబీలో కూడా పంటల సాగు తగ్గింది. రబీలో సాధారణ సాగు విస్తీర్ణం 3,70,383 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 3,08,306 ఎకరాల్లోనే పంటల సాగు జరిగింది.63 వేల ఎకరాల్లో పంటల సాగు నిలిచిపోయింది. ప్రధానంగా రబీలో మిర్చి,శనగ,మొక్కజొన్న, వేరుశనగ, పెసలు,మినుము,జొన్న పంటల సాగు అత్యధికంగా జరుగుతుంది.కాని ఈ రబీలో సదరు పంటల సాగు గణనీయంగా తగ్గిపోయింది.మిర్చి సాగు చేసిన రైతులు అత్యధికులు గడచిన రెండేళ్ళుగా నష్టపోతువచ్చారు. పెట్టుబడి వ్యయం పెరగడం, దిగుబడి వచ్చినా ధర లేకపోవడం, ఎక్కువగా చీడపీడలు ఆశిస్తున్న కారణంగా మిర్చి సాగుకు రైతు ఈ ఏడాది ▶ 2లో

తాగునీటి కోసం రూ.5 వేల కోట్లు అవసరం

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వాలా? రాష్ట్రం ఇవ్వాలా? అన్నది తేలాల్సి ఉంది. 1998 గ్రామాలకు నీటిని ఇవ్వనున్నారు. ఇందుకోసం కొత్తగా 81 ట్యాంకులు నిర్మించనున్నారు. ఉమ్మడి ప్రకాశంలోని కందుకూరు, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలలోని 265 ఆవాసాలకు నీటిని అందించాలని నిర్ణయించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద రూ.579.07 కోట్లతో చేపట్టే పథకం ద్వారా సంతనూతలపాడు నియోజకవర్గంలోని 83 ఆవాసాలతో పాటు మరో మొత్తం 198 ఆవాసాలకు నీటిని అందించనున్నారు. ఇక్కడ నీటి శుద్ధికేంద్రం, సంపులు ఏర్పాటుచేస్తారు. ఇక వెలిగొండ ప్రాజెక్టు వద్ద రూ.3292.75 కోట్లతో ప్రాజెక్టు చేపట్టాలని ప్రతిపాదించారు. 56 ట్యాంకులు నిర్మాణం చేస్తారు. వీటి ద్వారా కొండపి, మార్కాపురం, దర్శి, కనిగిరి, వైపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లోని 1376 గ్రామాల్లోని ఇళ్లకు కుళాయిలు ద్వారా నీటిని అందించాలన్నది పథకం ఉద్దేశం. మార్కాపురం మండలం, గొట్టిపడియ వద్ద కొండపై ఐదు ఎకరాల్లో ప్లాంటు ఏర్పాటు చేసి అక్కడ నుంచి ట్యాంకులకు నింపి గ్రామాలకు సరఫరా చేయనున్నారు. రామతీర్థం వద్ద రూ.756.05 కోట్లతో నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు చేసి సంతనూతలపాడు, కొండపి, ఒంగోలు, దర్శి నియోజకవర్గాల్లోని 318 గ్రామాలకు నీటిని అందించాలని ప్రణాళికలు తయారుచేశారు. దర్శి వద్ద ప్రస్తుతం ఉన్న ఎన్ఎస్పి పథకంతో పాటు మరో రెండు శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ.284 కోట్లు కావాలి. ఇలా నాలుగు చోట్ల భారీ పథకాలు ఏర్పాటు చేసి గ్రామాలకు తాగునీళ్లు ఇవ్వడానికి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ప్రతిపాదనలు తయా రు చేశారు. నిధులు కేటాయించాల్సి ఉంది. నిధుల్లేకుండా ఏ పనులూ కావు. అంతకన్నా ముందు వెలిగొండ ప్రాజెక్టు పూర్తికావాలి. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ప్యాకేజీ డబ్బులు ఇవ్వాలి. ఆరు నెలలుగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రీత్యా నిధులు వస్తాయనే నమ్మకం లేదు. ఈ పరిస్థితుల్లో ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చుతాయా? లేక కాగితాలకే పరిమితమవుతాయా? అన్నదీ చూడాలి.

తగ్గిన సాగు విస్తీర్ణం

(మొదటిపేజీ తరువాయి)

వెనకంజ వేశారు.శనగ కూడా అశించిన దిగుబడులు రాక, ధర లేక రైతులు నష్టపోతూ వచ్చారు.మొక్కజొన్న ఇతర పంటల పరిస్థితి కూడా ఇదేరకంగా ఉంది.అయితే గతేడాది వైట్‌బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేసిన రైతులు లాభాలు చవిచూశారు.ఎకరా పొగాకు సాగుకు లక్షన్నర వరకు పెట్టుబడి ఖర్చులు కాగా, లక్షన్నర మేర లాభాలు వచ్చాయి.దీంతో ఈ ఏడాది రైతులు అత్యధికంగా పొగాకు సాగు చేశారు.జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 17 వేల ఎకరాలు కాగా ఈ సీజన్‌లో 63 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారు.మిర్చి, శనగ, పత్తి సాగు బదులుగా అందరు పొగాకు సాగు చేశారు.ఈ కారణంగా మిర్చితో సహ పప్పు, చిరు, నూనె గింజల పంటల సాగు నిలచిపోయింది. గతేడాదితో పాటు ఈఖరీప్‌లో తుఫానులు, భారీవర్షాల కారణంగా పంటనష్టం జరిగింది. తిరిగి మళ్లీ సాగు పెట్టుబడులు పెట్టి, చివరికి సాగునీటి కోసం మరింత వ్యయం చేసి రైతుల పంటసాగు ఖర్చులు రెట్టింపు అయ్యాయి. తోటి రైతులు పంటల సాగు కోసం పడుతున్న కష్టాలు గమనించిన రైతులు అత్యధికులు ఈ ఏడాది పంటలసాగు సమాయత్తం కాలేదు.ఆర్థిక స్థోమత ఉన్నవారు, అప్పులు దొరికిన రైతులు పంటలసాగు చేసి ఇబ్బందుల పాలయ్యారు. దీంతో పాటు భూములు కలగిన రైతులు అత్యధికులు స్వయంగా పంటల సాగు చేయడం లేదు. తమ భూములు కౌలుకు ఇస్తున్నారు.కౌలుదారులు బాగా నష్టపోతున్నారు.ఇలా జిల్లాలోని రైతులు పలు కారణాలతో పంటల సాగుకు సిద్ధపడక పోవడంతో జిల్లాలో సుమారుగా లక్షన్నర ఎకరాల్లో భూములు సాగుకు నోచుకోలేదు.

తవ్వేకొద్దీ అక్రమాలెన్నో.!

(మొదటిపేజీ తరువాయి)

ఈ స్థలానికి సంబంధించి అక్రమ రిజిస్ట్రేషన్ల రికార్డులను పరిశీలించే పనిలో నిమగ్నమయ్యారు. ఇది ఎక్కడ మొదలైంది.? దీనికి సూత్రధారి ఎవరు.? పాత్రధారి ఎవరు.? ఎంత మంది ఇందులో భాగస్వాములయ్యారనే విషయాన్ని పసిగట్టడంలో నాలుగైదు రోజులుగా అధికారులు క్షణం తీరిక లేకుండా విచారిస్తూనే ఉన్నారు. తవ్వేకొద్దీ ఊట ఊరుతున్నట్లుగా 2016 లోనే పురపాలక సంఘం ద్వారా ఈ స్థలానికి పన్ను వేయించినట్లు మరొక రికార్డు బట్టబయలైంది. శ్రీనివాస నగర్ కాలనీలోని తొమ్మిదిన్నర సెంట్ల స్థలంలో 2010లో మూడున్నర సెంట్లు రిజిస్ట్రేషన్ అయింది. దీనికి ముందు 2009లో రెండు సెంట్లు రిజిస్ట్రేషన్ అయినట్లు రికార్డులు ఉన్నాయి. మార్పు నిర్మలాదేవి దీన్ని తన కుమారుడు మార్పు సతీష్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు బహిర్గతమైంది. అయితే దీన్ని మూడున్నర సెంట్లు ఒక రిజిస్ట్రేషన్, మరో రెండు సెంట్లు ఒక రిజిస్ట్రేషన్ జరిగింది. మిగిలిన నాలుగు సెంట్లు స్థలం ఎక్కడ రిజిస్ట్రేషన్ అయిందో, ఏమైందనేది తేలాల్సి ఉంది. పైన జరిగిన రిజిస్ట్రేషన్లను ఆధారంగా చేసుకుని మరీ కొంతమంది భూమాఫియా మురారంగంలోకి దిగింది. వారిలో నక్కా శ్రీనివాసరెడ్డి అతని భార్య నక్కా లలితకు దీన్ని రిజిస్ట్రేషన్ చేశా రు. లలిత దగ్గర నుండి వుప్పాల కోటేశ్వంరావు దీన్ని కొనుగోలు చేశారు. 2019లో ఉప్పాల కోటేశ్వరావు నుండి నక్కా సత్యారెడ్డి కొనుగోలు చేశారు. ఆ తర్వాత దీన్ని కారుమూరి సత్యవేదం, బుడ్డి శీను, కోటా శివారెడ్డిలకు రిజిస్ట్రేషన్ అయ్యింది. తిరిగి 2020లో నక్కా సత్తాంరెడ్డి పేరు మీద రెండు సెంట్ల స్థలం రిజిస్ట్రేషన్ అయింది. అసలు మొత్తం వ్యవహారం పరిశీలిస్తే ఇప్పుడు ఆ స్థలం చల్లపల్లికి చెందిన చంద్రశేఖర్ పేరు మీద రిజిస్ట్రేషన్ అయి ఉంది. చిట్టచివరిసారిగా జరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో చంద్రశేఖర్ అనే వ్యక్తి బ్యాంకు రుణం కోసం వెళ్లి తాను మోస పోయానని బయట పెట్టే వరకు ఈ విషయం బయటపడలేదు. 15 ఏళ్లుగా ఈ వ్యవహారం గుట్టు చప్పుడు కాకుండా ఎనిమిది సార్లు రిజిస్ట్రేషన్ జరిగిందంటే భూమాఫియా ఏ మేరకు ఇందులో పాత్ర వహించిందో అర్థమవుతోంది. 2009 నుంచి చంద్రబాబు పేరు మీద ఉన్న స్థలంపై అక్రమార్కులు క్రయవిక్రయాలు చేస్తున్నా.. ఇక్కడి తెలుగుదేశం పార్టీకి దష్టి లేకుండా పోయింది. మోసపోయిన బాధితుడు బయటకొచ్చి చెప్తే గానీ తెలుగుదేశం నాయకులకు స్పందించాలన్న ఆలోచన కలగలేదు. ఇన్నేళ్లు ఆ స్థలం ఏమైందో, ఎలా ఉందనే విషయాన్ని కూడా పరిశీలనలోకి తీసుకోలేకపోయారు. ఇన్నేళ్లు ఆ స్థలాన్ని పట్టించుకోకపోవడం వల్లే ఇదంతా జరిగిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పుడు ఈ సమస్య ఒక్క అధికార తెలుగుదేశం పార్టీకే కాదు.. ఈ వ్యవహారం ఇప్పుడు మొత్తం ప్రజల్ని కలవర పెడుతోంది. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి స్థలాన్ని కొట్టేసిన వైనం హాట్ టాపిక్‌గా మారింది. అసలు ఈ వ్యవహారానికి సంబంధించిన సూత్రధారుల, పాత్రధారుల గుట్టురట్టు చేసేలా అధికార యంత్రాంగం తలమునకలై ఉంది. పోలీసులు అరెస్టు చూపిన 9 మందిలో 8 మందిని మాత్రమే అరెస్టు చూపారు. చంద్రశేఖర్ అనే వ్యక్తి కోసం గాలిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇప్పటికీ దీని మీద పూర్తిస్థాయిలో స్పష్టత లేదు. ఈ కుట్ర వెనుక దాగి ఉన్న అసలు కథ ఇప్పటికీ అంతుచిక్కని రహస్యంగానే ఉంది. ఖాళీగా ఉన్న ఈ స్థలానికి ఉత్తరం వైపు అపార్ట్‌మెంట్, దక్షిణం వైపు సరిహద్దు ప్రహరీ గోడ ఉంది. ప్రస్తుతం తూర్పు, పడమర హద్దుల్లో ప్రహరీ గోడ నిర్మించేందుకు శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి.

ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, కాటూరివారి పాలెం గ్రామ కాపురస్తులు, మాకినేని జయసింహ, తండ్రి వెంకట నరసింహంకు చెందిన ఒరిజినల్ గిఫ్ట్ సెటిల్మెంట్ ధ్రువపత్రములు పోయినవి. ఒరిజినల్ గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ నెంబర్: 1451/2001 గల ఈ ధ్రువపత్రములు 2025, జనవరి నెల, 17వ తేదీన పొదిలి నుండి ఒంగోలులో బస్సులో వెళ్తుండగా మార్గమధ్యంలో పోయినవి. ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
మాకినేని జయసింహ,
తండ్రి వెంకట నరసింహం,
డోర్ నెం :19-358,
కాటూరి వారి పాలెం గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

సర్టిఫికెట్లు పోయినవి

ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల పట్టణానికి చెందిన పొట్టిపాటి అభిషేక్ తండ్రి సురేష్ అను నేను 2025 ఫిబ్రవరి నెల 5వ తేదిన ఇంటి నుంచి జిరాక్స్ తీయించుకునేందుకు తన సర్టిఫికెట్ **WW262847** నెంబర్ పదో తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్‌ను జిరాక్స్ తీయించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో చేతి నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్ జారిక్రింద పడిపోయింది. ఆ సమయంలో నేను గమనించలేదు. ఆతర్వాత ఎంత వెతికినా కనిపించలేదు. దొరికిన వారు ఈక్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు
పొట్టిపాటి అభిషేక్, తండ్రి సురేష్
పెద్దదోర్నాల, ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 9398490381

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి

I.A.No: 574/2013
IN
A. S. No: / 2013

Between:
కారుసాల ప్రతాప్ ..... పిటిషనర్ / అప్పిలెంట్
మరియు
నాదెండ్ల ఆంజనేయులు & 4 అదర్స్ .... రెస్పాండెంట్స్

To
1.రాయిని కృష్ణవర్ధన్ (4th రెస్పాండెంట్)
2.రాయిని రామాంజనేయులు (5th రెస్పాండెంట్)
రెస్పాండెంట్స్ 4&5 పర్మినెంట్ రెసిడెంట్ ఆఫ్ చందలూరు గ్రామం, జె. పంగులూరు మండలం, బాపట్ల జిల్లా.
ప్రస్తుత నివాసం : LTD కాలనీ, ఫ్లాట్ నెంబర్ 409, చీరాల టౌన్ మరియు మండలం బాపట్ల జిల్లా

పైనంబర్ పిటిషన్‌లో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు పిటిషన్ నోటీసులు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు పిటిషన్ నోటిసులు జారీ అగునట్లుగా ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పైకోర్టులో మీరు గానీ, మీ తరపు వకీలు గానీ 04-03-2025 తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై తెలుపు కొనవలెను. లేనియెడల మీపరోక్ష మందు తీర్మానించ బడునని తెలుసుకొనేది.
వాయిదా తేది 04.-3-2025
// శ్రీ కోర్టు వారి అనుమతితో //
అద్దంకి అడుసుమల్లి నాగార్జునరావు
తేది :06-02-2025 వాది తరపు న్యాయవాది

దావా సమను

ఒంగోలు మొదటి అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
OS No : 45/2023

శ్రీరామ గీతాలక్ష్మీ ....వాది
మరియు
శ్రీరామ రాహుల్ మరియు ఇతరులు...ప్రతివాదులు

To
D12) సుద్దపల్లి వెంకట (శ్రీనివాసరావు, (iron articles rental shop) S/o రామయ్య R/o అమ్మ నాన్న కాంప్లెక్స్, డోర్ నెంబర్ 20-6-140/161/142, బృందావన్ నగర్ అంజయ్య రోడ్డు, ఒంగోలు.
D13) ప్రేమ్ పమ్ రెల్ రోహిత్ ఆసీస్ (Touch biriyani center workar) S/o రామయ్య C/o సాయి,(touch biriyani center) అమ్మ నాన్న కాంప్లెక్స్, డోర్ నెంబర్ 20-6-141, రెండవ అంతస్తు గీతా నిలయము, బృందావన్ నగర్ అంజయ్య రోడ్డు, ఒంగోలు,

పై నెంబరు దావా లో వాది దావా షెడ్యూలు ఆస్తికి తనను ఓనర్‌గా నిర్ణయించమని దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేదీ:25-02-2025కు వాయిదా వేసి ఉన్నారు. ఆరోజు ఉదయం 10.30గంటలకు పైకోర్టులో మీరు స్వయంగా గాని మీ లాయర్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెనులేని యెడల దావా మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు
కరవది రాఘవరావు
వాది తరపు న్యాయవాది
ఒంగోలు

NOTICE

IN THE COURT OF THE PRL CIVIL JUDGE(SENIOR DIVISION):: GUNTUR

A.S No:46/2024

Between:
M/s.Sharat Chandra Cold Storage Pvt.Ltd,Rep.by it's Authorised Signatory Saripudi Sitha Ramaiah
.... Appellant
And
Union Bank of India,Pattabhipuram Branch, Guntur,Rep.by it's Branch Manager and Anoher
..... Respondents

To.
R2) Yamparala Ramesh, S/o.Bapaiah, R/o. Door No.6-114, Marturu (Vil, Post & Md), Prakasam Dist.,

పై నెంబరు అప్పీలులో R2 అయిన మీకు పై కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు ముట్టన్నందున మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:04-03-2025కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది: 04-03-2025
యన్.దుర్గా ప్రసాద్,
ఎ.ఆంజనేయప్రసాద్,
అప్పీలెంట్ తరపు అడ్వకేట్స్,
గుంటూరు.

మహారాజశ్రీ ఫ్యామిలీ కం 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఒంగోలు

FCOP No : 214/2024

మిరియాల చాముండేశ్వరి ...పిటిషనరు
వర్సెస్
మిరియాల శ్రీనివాసరావు ....రెస్పాండెంట్

To
మిరియాల శ్రీనివాసరావు
తండ్రి నరసింహారావు (లేటు)
హౌస్ నెంబర్ 8-52,స్వర్ణ, నడిగడ్డ,
బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్,

పై నెంబర్ ఎఫ్.సి.ఓ.పి నందు విడాకుల నిమిత్తం దాఖలు చేయగా గౌరవ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేదీ 21-02-2025 కు వాయిదా వేసి వున్నారు. సదరు ఈ విషయంలో మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై తెలిపిన కోర్టులో ఉదయం 10.30 నిమిషాలకి స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలపగలరు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని తెలియజేయడమైనది.
వాయిదా తేదీ : 21-02-2025
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు
తెలగతోటి జ్యోతి
న్యాయవాది
విజయపిరోడ్డు, ఒంగోలు
సెల్ : 9703979100

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

M.V.O.P.N0. 236/23

గుంటూరి అవినాష్ ..... పిటిషనరు
వర్సెస్
పి.నాగలక్ష్మయ్య వగైరా ... రెస్పాండెంట్లు

To
R2) చింతలగారి విజయకుమార్ రెడ్డి,
S/o సుధాకర్ రెడ్డి, లారీ ఓనర్,
డోర్ నెంబర్ 5-4, పార్కువీధి,
త్రోవగుంట,ఒంగోలు మండలం, ప్రకాశం జిల్లా,

మా క్లయింట్‌కు మోటార్ వాహనం ప్రమాదం వలన తీవ్ర గాయంలు కాగా పరిహారమును కోరుచు పిటిషన్‌ను దాఖలు చేసినారు. కాగా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచుండటచేత పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు జారీచేయిలాగున కోర్టు వారు ఉత్తర్వులు దయచేయించి వాయిదా తేది : 21-2-2025 కి వేసినారు కావున మీరు పై తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల 30 నిమిషాలకు స్వయంగా గాని లేదా వకీలుద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియపరచడమైనది
ఇట్లు
పెగడ శ్రీనివాసులు
న్యాయవాది, ఒంగోలు
సెల్ : 9346653433

గల్లంతైన మత్స్యకారుడు

పడవలో నిద్రపోతూ ప్రమాదవశాత్తు సముద్రంలో పడిపోయిన వైనం

ప్రజాశక్తి - చీరాల :

విలపిస్తున్న కుటుంబ సభ్యులు

పొట్టకూటి కోసం సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుడు ప్రమాదవశాత్తు సముద్రంలో జారి పడి గల్లంతయిన ఘటన చీరాల మండలం వాడరేవు సముద్ర తీరంలో జరిగింది. అందిన వివరాల మేరకు... చీరాల మండలం వాడ రేవుకు చెందిన ఓసిపిల్లి రమణ (57) తోటి మత్స్యకారులతో ఆదివారం వేటకు వెళ్లాడు. ఈ క్రమంలో రాత్రి కావడంతో బోటులోనే నిద్రపోయారు. ఉదయం రమణ కనిపించకపోవ డంతో తోటి మత్స్యకారులు సముద్రంలో గాలించారు. ఎంత వెతికినా ఆచూకీ కనిపించకపోవడంతో ఒడ్డుకు చేరి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మరో మూడు పడ వల్లో రమణ గాలిస్తున్నారు. మూడు రోజులు కావస్తున్నా రమణ ఆచూకీ లభించకపోవడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఓసిపిల్లి రమణ(ఫైల్)

వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం

అమ్మనబ్రోలులో చోరీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు డూప్లికేట్ తాళంతో ఇంట్లోకి చొరబడి బంగారు ఆభరణాలు, నగదు చోరీ చేసిన ఘటన గురువారం సాయంత్రం అమ్మనబ్రోలు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అమ్మనబ్రోలులోని రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన రావినూతల సురేష్ ఆటో డ్రైవర్‌గా భార్య తిరుపతమ్మ అంగన్‌వాడీ ఆయాగా పనిచేస్తున్నారు. గురువారం ఉదయం సురేష్ ఆటో తీసుకొని ఒంగోలు వెళ్లగా తిరుపతమ్మ స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహించేందుకు తమ ఇంటికి తాళం వేసి వెళ్ళింది. మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు డూప్లికేట్ తాళంతో ఇంటి తాళంతో పాటు బీరువా తాళాలను తెరచి బీరువాలో దాచిన 30 గ్రాముల బంగారు చైన్, బుట్ట కమ్మలు, పలు వెండి వస్తువులతో పాటు రూ.25 వేల నగదును ఎత్తుకెళ్లారు. అంగన్‌వాడీ కేంద్రంలో విధులు ముగించుకొని మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చిన తిరుపతమ్మ ఇంటి తాళం తీసినట్లు గుర్తించి లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉండాల్సిన బంగారు ఆభరణాలు, నగదు లేకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించి భర్త సురేష్‌కు తెలపడంతో ఆయన స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ శ్రీకాంత్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం వేలిముద్రలను సేకరించారు. చోరీకి పాల్పడింది స్థానికులుగా అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-ఇంకొల్లు

సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు ఇంకొల్లు పోలీసులు జరిమానాలు విధించారు. గురువారం స్థానిక జెండా చెట్టు ప్రాంతంలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఇంకొల్లు ఎస్ఐ జి.సురేష్ ఆధ్వర్యంలో 20 మంది వాహనదారులకు మొత్తం రూ.1200 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ వాహనదారులందరూ సరైన ధ్రువపత్రాలు తమ దగ్గర ఉంచుకొని వాహనాలు నడపాలన్నారు. తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని చెప్పారు.

ఇద్దరు బైక్ దొంగలు అరెస్టు

6 మోటార్ సైకిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

వివరాలు వెల్లడిస్తున్న సిఐ హజరత్తయ్య

శింగరాయకొండలో బైక్‌లు చోరీ చేసి అమ్ముకొని జల్సాలు చేస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి ఆరు మోటార్ బైకులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం శింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సిఐ హజరత్తయ్య వివరాలు వెల్లడించారు. కందుకూరుకి చెందిన నీరుశెట్టి గురునాథం, యనమల దినేష్‌లు శింగరాయకొండలోని ఆర్టీసీ బస్టాండు పరిసర ప్రాంతాల్లో పెట్టిన మోటార్ బైకులను చోరీ చేసి తక్కువ ధరకి అమ్మి జల్సాలు చేస్తుంటారు. అందిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ బి.మహేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా పెట్టారు. రైల్వే రోడ్డులో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి గురునాథంను గుర్తించారు. గురునాథంను అదుపులోనికి తీసుకొని విచారించగా యనమల దినేష్ పేరు కూడా చెప్పడంతో ఇద్దరిని అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారించారు. వారి వద్ద ఉన్న ఆరు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు నాలుగు లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. అయితే వీళ్లంతా ఒంగోలులోని పాత నేరస్తులు శివ, శ్రీకాంత్‌తో కలిసి తిరుగుతూ నేరాలు ఎలా చేయాలనేది నేర్చుకొని ఒంగోలు పరిసర ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కేసును త్వరితగతిన చేధించిన సిబ్బందిని ఎస్పీ ఏఆర్ దామోదర్, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు అభినందించారు.

స్వాధీనం చేసుకున్న బైక్‌లు

శింగరాయకొండలోని రైల్వే రోడ్డు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మర్చంట్ అసోసియేషన్, గోల్డ్ అసోసియేషన్, క్లాత్ అసోసియేషన్ నాయకులు కొత్తూరి శ్రీ రంగనాయకులు, పోత్తూరు విజయ్ కుమార్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం ద్వారానే దొంగలను పట్టుకోగలిగామని సిఐ తెలిపారు. ను ఘనంగా సన్మానించారు.

చోరీ కేసుల్లో నిందితులు అరెస్టు

80 గ్రాములు బంగారం, రూ.1.50 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-రేపల్లె

మాట్లాడుతున్న డీఎస్పీ జగదీష్ నాయక్

చోరీ కేసుల్లో ఇద్దరు నిందితులను రేపల్లె పోలీసులు అరెస్టు చేశారు. గురువారం రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో డిఎస్పి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా క్రైమ్ డీఎస్పీ జగదీష్ నాయక్ వివరాలను వెల్లడించారు. దాసరి నూతన్ బాబు, మరో మైనరు బాలుడు కలిసి రేపల్లె పట్టణంలోని జగనన్న కాలనీలో, ఉయ్యూరువారిపాలెం, కస్తూరి వారి వీధి, యనమలకుదురు, బాపట్లలో పలుచోట్ల దొంగతనాలు చేశారు. రేపల్లె పట్టణానికి చెందిన ఆకులు జగదీశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి సాంకేతిక ఆధారాలతో నిందితుల ఆచూకీ గుర్తించారు. వీరిని గురువారం అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడిన మైనర్ బాలుడు ఉదయం తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేసేవాడు. చోరీ చేసిన బంగారాన్ని తన స్నేహితుడు నూతన్ బాబుకి ఇచ్చి వాటిని కరిగించి అమ్ముకొని జల్సా చేసేవారు. నిందితుల నుంచి 80 గ్రాములు బంగారం, రూ.1.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసును చేధించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ అభినందించారు. ఈ సమావేశంలో సిసిఎస్ సిఐ ప్రేమయ్య, రేపల్లె పట్టణ సిఐ మల్లికార్జునరావు, ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

విపత్తులను ధైర్యంగా ఎదుర్కోవాలి

శింగరాయకొండ ఉన్నత పాఠశాలలో స్కూల్ సేఫ్టీ ప్రోగ్రాం

ప్రజాశక్తి-శింగరాయకొండ

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విపత్తులను ధైర్యంగా ఎదుర్కోవాలని విజయవాడ 10వ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ మనోహన్‌యాదవ్ అన్నారు. శింగరాయకొండ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ విపత్తుల నిర్వహణ దళం వారిచే స్కూల్ సేఫ్టీ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో భాగంగా వరద ప్రాంతాలలో, భూకంప ప్రాంతాలలో, అలాగే ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయాలలో ఎలా తప్పించుకోవాలి? అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సిపిఆర్ నిర్వహించటం మరియు ఇతరాలైనటువంటి రక్షణ కార్యక్రమాల గురించి చక్కగా వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులచే సిపిఆర్ చేయించి చూపించారు. అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్స చేసే విషయాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.రవి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు టివిటి. రవిచంద్ర, ఎన్‌డీఆర్ఎఫ్ బృంద సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.మాధురి ఆధ్వర్యంలో అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నాడు కనుమల్ల చెరువు వద్ద మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిఎన్ ప్రసన్నకుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.జయమణి, తహశీల్దార్ టి.రవి తదితరులు పాల్గొన్నారు.

లారీని కొట్టిన ట్రావెల్స్ బస్సు

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-శింగరాయకొండ

మంచు ప్రభావంతో ముందు వెళ్తున్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీకొన్న సంఘటన పాత శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని యూనియన్ కార్యాలయం ఎదురుగా జీతీయ రహదారిపై జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. బెంగళూరు నుంచి రాజమండ్రి వెళ్తున్న ట్రావెల్స్ బస్సు మంచుతో కనిపించక పోవడంతో ముందు వెళ్తున్న లారీని ఢీకొంది. బస్సు ముందుబాగం, అద్దాలు ధ్వంసం అయ్యాయి. సమాచారం అందుకున్న శింగరాయకొండ పోలీసులు, హైవే మొబైల్ పోలీసులు వెంటనే స్థలాన్ని చేరుకొని మరో ప్రమాదం జరగకుండా ట్రాఫిక్‌ను డైవర్ట్ చేసి బస్సులో ఉన్న 40 మంది ప్రయాణికులను వివిధ బస్సుల్లో వారి గమ్యస్థానాలకు పంపించారు. బస్సు డ్రైవర్ వెంకటేశ్వర్లు అప్రమత్తతో డ్రైవింగ్ చేయడంతో ప్రయాణికులు తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. బస్సులో ఉన్న 40 మంది ప్రయాణికులు బెంగళూరు నుంచి రాజమండ్రి ప్రాంతంలోని గ్రామాలకు వెళుతున్నారు.

దగ్ధమైన కారు, షెడ్లు

పర్చూరులో భారీ అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-పర్చూరు

మండల కేంద్రమైన పర్చూరులోని చీరాల రోడ్డులో ఉన్న నాగేశ్వరి టింబర్ డిపోలో బుధవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఆ రోడ్లో వెళుతున్న లారీ డ్రైవర్ మంటలు రావటం గమనించి టింబర్ డిపో యజమాని కోడూరు సుబ్రహ్మణ్యంచారికి ఫోన్‌చేసి సమాచారం తెలిపాడు. మంటలు ఎగిసి పడటంతో కాలనీవాసులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. కోత మిషన్, స్టాక్ గూడెం కలిసి ఉండటంతో కోత మిషన్ వైపు మంటలు వ్యాపించకుండా అందుబాటులో ఉన్న నీటితో మంటలను అదుపు చేశారు. మంటలు వ్యాపించి దగ్గరలో ఉన్న ఇన్నోవా కారు, గోడౌన్‌లో అమ్మకానికి ఉన్న కలప పూర్తిగా దగ్ధమైంది. మోటార్లు కాలి బూడిద అయ్యాయి. ఈ ప్రమాదానికి గల కారణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అని స్థానికులు అంటున్నారు. బాపట్ల, చీరాల, చిలకలూరిపేట ఫైర్ ఇంజన్లు వచ్చి మంటలను అదుపు చేశాయి. బాపట్ల ఆర్డీవో గ్లోరియా, డీఎస్పీ రామాంజనేయులు, సిఐ శేషగిరిరావు, ఎస్ఐ మాల్యాద్రి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంలో రెండు కోట్లకు పైగా నష్టం జరిగినట్లు సమాచారం.

మృతి చెందిన రాములు

బస్సు ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి-మద్దిపాడు

స్కూల్ బస్సు ఢీకొన డంతో మహిళ మృతిచెం దగా ఆమె భర్తకు గాయా లయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కొల చనకోట గ్రామంలో గురు వారం చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకా రం.. గ్రామానికి చెందిన మూరబోయిన సుబ్బారావు, రాములు (45) కలిసి పొలంలోకి వెళ్లి గడ్డి కోసుకొని టీవీఎస్ బండిమీద గ్రామానికి వస్తుండగా మల్లవరం నుంచి మద్దిపాడు వైపుకు వస్తున్న నారాయణ స్కూల్‌కు చెందిన బస్సు అతివేగంగా వస్తూ బైకును వెనుక వైపు నుండి ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన రాములును ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఆమె భర్త సుబ్బారావుకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ శివరామయ్య ఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న ఆటో

యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం గుళ్లపల్లి సమీపంలో జరిగింది. మండల పరిధిలోని రాజోలుకు చెందిన ముచ్చు నాగార్జున రెడ్డి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఆరేపల్లి నగరం అడ్డరోడ్డు వద్ద ఆటో ఢీకొనడంతో తలపై తీవ్రగాయాలు అయ్యాయి. ఢీకొన్న ఆటో నాగార్జున రెడ్డిని కొంతదూరం లాకెళ్లినట్లుగా సమాచారం. వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబు, చెరుకుపల్లి ఎస్ఐ అనిల్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

పోలీసు స్టేషన్‌లో పరిశీలిస్తున్న ఎస్పి తుషార్ డూడి

పోలీస్‌స్టేషన్‌లో ఎస్పి తనిఖీ

ప్రజాశక్తి - కర్లపాలెం

నేర నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని ఎస్పి తుషార్ డూడి తెలిపారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్‌ను ఎస్పి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాల ద్వారా నేరాలను కొంత మేర అరికట్ట వచ్చునని తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రణ ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. హెల్మట్ ఆవశ్యకత గురించి ద్విచక్ర వాహనదారులకు వివరించాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎస్పి వెంట ట్రైనీ డిఎస్పి అభిషేక్, బాపట్ల రూరల్ సిఐ హరికృష్ణ, కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న మత్తి భాస్కరరావు

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని జనసేన రేపల్లె నియోజక వర్గ కన్వీనర్ మత్తి భాస్కరరావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, గుంటూరు నెహ్రూ యువ కేంద్రం మరియు మత్తి శివ శంకరరావు ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, 100 మీటర్ల పరుగు పందెం, షార్ట్‌పుట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను చెరుకుపల్లి ఎంఇఒ నవీన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర రావు మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విజేతలకు షీల్డ్, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమములో జడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మి నారాయణ, వెంకట్రావు, పీడీ ప్రమీల, పోస్టల్ పిఇ కె నరేంద్ర గోపి, పిఇటిలు కృష్ణమూర్తి, పద్మావతి, రవి కిరణ్,హనుమంత రావు, మత్తి యానాది రావు, జగన్మోహన రావు, పథ్వి కుమార్,శ్రీనివాసరావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అమృతలూరు

మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చిలుమూరు వీరయ్యకు చెందిన గృహం దగ్ధమైంది. వీరయ్య కుటుంబ సభ్యులు కేలవం ఒంటిపై దుస్తులతోనే మిగిలారు. అందులో భాగంగా బాధిత కుటుంబానికి స్థానిక టిడిపి నాయకులు తమ ఆర్థిక సాయంగా రూ. రు.25 వేల నగదును గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ నేత లక్ష్మణరావును గెలిపించుకోవాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్ పిలుపు

ప్రజాశక్తి - రేపల్లె

కార్మిక, ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడే పిడిఎఫ్ నేత కెఎస్.లక్ష్మణరావును కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్ పిలుపునిచ్చారు. కార్మిక వర్గ సమస్యలు పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి అనే అంశంపై సిఐటియు రేపల్లె నియోజకవర్గ విస్తతస్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గొంతుకగా ప్రజాఉద్యమాలను బలపరుస్తూ 2007 నుంచి పిడిఎఫ్ పేరుతో రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు,రైతులు ప్రజా సంఘాలు సమస్యలపై శాసన మండలిలో పిడిఎఫ్

మాట్లాడుతున్న సిహెచ్. మజుందర్

శాసనమండలి సభ్యులు పనిచేస్తున్నారు. ఇప్పుడు ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ప్రజ ఉద్యమాలు, విద్యార్థి, యువజన,రైతు ప్రజ సమస్యలు వినిపించే గొంతిక పిడిఎఫ్ మాత్రమేనని తెలిపారు. విశాలంగా ఉన్న కార్మికవర్గం మద్దతు ఇచ్చి మరోసారి శాసన మండలిలో మన మన గొంతుకను వినిపించే కెఎస్.లక్ష్మణరావును గెలిపించుకోవాలన్నారు. సిఐటియు అనుబంధ రేపల్లె నియోజకవర్గం కార్మిక,ప్రజాసంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొని మద్దతు ప్రకటించారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులకు కేటాయించిన శాసన మండలిలో రాజకీయపార్టీలు కాకుండా కార్మిక,ఉద్యోగ ప్రజా ఉద్యమాలను బలపరిచే పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు కోసం సమిష్టి కషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో సిఐటియు, వివిధ సంఘాల నేతలు, బాపట్ల జిల్లా నాయకులు ఎన్.బాబూరావు, కెవి.లక్ష్మణరావు, యు.రామకష్ణ, డి.శ్రీనివాస్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతికి రాసిన లెటర్లు చూపుతున్న అంగన్‌వాడీలు

స్కీం వర్కర్లకు

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి- వేమూరు

అంగన్‌వాడీలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, స్కీం వర్కర్స్ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి ఆర్.ఎలిజిబెత్త్ రేఖ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కొల్లూరులో సిఐటియు మరియు స్కీం వర్కర్ల సమావేశం అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు రమాదేవి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలిజిజెత్త్ రేఖ మాట్లాడుతూ అర్హులైన అంగన్‌వాడీ హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగనవాడీలు ,ఆశాలు ,మధ్యాహ్న భోజన కార్మికులు, స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులు అధిక మైనట్లు తెలిపారు. ఈ వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. గతంలో అంగన్‌వాడీ సమ్మె సమయంలో సమస్యలు పరిష్క రిస్తామని అధికారులు మినిట్స్ కాపీ ఇచ్చినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారానికి ముందుకు రాక పోవడం దురదష్టకరమన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు టిడిపి నాయ కులు ఇచ్చిన హామీనీ నిలబెట్టుకొని అంగన్‌వాడీల సమస్యలు పరిష్క రించాలని ఆమె డిమాండ్ ఆమె చేశారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రపతి ఉత్తరాలు పంపనున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి. సుధాకర్, బి.సుబ్బారావు, ప్రజా సంఘాల నాయకులు వేముపల్లి వెంకట రామయ్య, కౌలు రైతు సంఘం నాయకుడు టి. సురేష్, వ్యవ సాయ కార్మిక సంఘం నాయకుడు ఎం. సత్యనారాయణ, చేనేత కార్మిక సంఘం నాయకుడు నాగమల్లేశ్వర రావు, ఎస్ఎఫ్ఐ నాయకుడు మనోజ్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో వెబినార్

ప్రజాశక్తి -అద్దంకి

సింగరకొండ కట్టా రామ కోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భాషా, జీవశాస్త్రం విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యార్థి ఆధారిత వెబినార్‌ను గురువారం నిర్వహించారు. ఈ వెబినార్‌ను జూమ్, ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ప్రపంచ నలుమూలల నుంచి 750 మంది విద్యార్థులు వెబినార్‌లో పాల్గొన్నారు. పల్లపు ప్రశాంతి అభ్యసన విలువలపై అమెరికా నుంచి మాట్లాడారు. మధ్యాహ్నం వీరులతో కూడిన సమాజం నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రసూన సాల్మన్ సామాజిక వర్తన ప్రాధాన్యత గురించి వివరించారు. భారతీయ సంస్కృ సాంప్రదాయాలపై విద్యార్థులకు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రావు, రాజశేఖర్, షర్మిల రాణి, అనిత, రామకష్ణ, మస్తాన్ వలి, అశోక్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - అద్దంకి

అద్దంకి పురపాలక సంఘంలో శానిటేషన్ మరియు ఇంజినీరింగ్ విభాగాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆప్కాస్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా నమోదు కావడం వల్లే వారికి పథకాలు రావటం లేదని తెలిపారు. ఎస్సి,ఎస్టి కార్మికులు విద్యుత్ రాయితీ కూడా అమలు కావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించి కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. అనంతరం కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు జి.భీష్మ లక్ష్మి, వెంకట్రావు, కష్ణ, ఇంజినీర్ విభాగం యూనియన్ నాయకులు ఉసురుపాటి శామ్యూల్, వి.జాన్, జి.పెద్దమార్క్, కె.మారుతి పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు

'వైసిపి' అప్పులతో ప్రభుత్వంపై భారం

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కుప్ప కూటమి ప్రభుత్వానికి పెను భారంగా మారినట్లు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే ఏలూరి తన క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి నిర్లక్ష్య పాలన ప్రజలకు శాపంగా మారిందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో వైసిపి అధికారం చేజిక్కించుకొని ప్రజలను బురిడీ కొట్టించిందని మండి పడ్డారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజలపై భారాలు మోపిందన్నారు. అభివద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఆరు నెలల కాలంలో అనేక అభివద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి సంక్షేమ రాజ్యానికి బాటలు వేసిందన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా గ్రామాల అభివద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసు కుంటామన్నారు. ఆరు నెలల కాలంలో కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు గోకులాలు , పాఠశాలల భవనాలు ప్రహరీల నిర్మాణం చేపట్టామన్నారు. క్రీడ ప్రాంగణాల అభివృద్ధికి ప్రత్యేక కృషిచేశామని గుర్తు చేశారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సాంబశివరావు

ఎస్వి.రావు కు నివాళి...

జొన్న తాళి గ్రామ సర్పంచి శానంపూడి నాగేంద్రమ్మ భర్త ఎస్వి.రావు పార్థివ దేహానికి ఎమ్మెల్యే ఏలూరి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎస్వి రావు మతి కుటుంబానికి తీరనిలోటు అన్నారు.

అగ్ని ప్రమాదంపై ఎమ్మెల్యే ఏలూరి రా...

టిడిపి పర్చూరు బీసీ సెల్ నేత కోడూరి శేష బ్రహ్మాచారి టింబర్ డిపోలో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ పై ఎమ్మెల్యే ఏలూరి బ్రహ్మంతో ఫోన్లో మాట్లాడారు.. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. బహ్మంను ఓదార్చారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య

ప్రజాశక్తి-పాన్నలూరు

కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కోరారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళవారం డివిజన్ స్థాయి అధికారుల సమీక్షా సమావేశానికి సత్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే పెట్టుబడులు సాధించడంలోనూ, గ్రామాల అభివృద్ధిలోనూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలోనూ మంచి ఫలితాలు సాధించిందన్నారు. మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ఆసక్తి చూపుతోందని అందుబాటులో ఉన్న ప్రభుత్వ

మాట్లాడుతున్న దామచర్ల సత్య

స్థలాలను గుర్తించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. గత నాలుగు దఫాలుగా తెలుగుదేశం పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని దామచర్ల సత్య తెలిపారు. ప్రతి గ్రామానికి తాగునీటి సమస్య లేకుండా చూడాలని, పారిశుద్ధ్యం మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో అవినీతికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై తప్పక చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, కర్ణ కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డి, మండవ మురళి మోహన్, పల్లపోతు వెంకట్రావు, మండల తెలుగు ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర, నేలపాటి బ్రహ్మయ్య, గట్టు బోయిన మల్లికార్జున, మన్యం రమణయ్య, తహశీల్దార్ వి.పుల్లారావు, ఎంపీడీవో సుజాత, తోపాటు అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి అచ్చెన్నాయుడుని కలిసిన ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి-చీరాల : మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మద్దలూరి మాల కొండయ్య గురువారం అమరావతిలోని సెక్రటరేట్‌లో మంత్రి అచ్చెన్నాయుడును కలసి విన్నవించారు. గత వైసీపీ పాలనలో తీరంలో వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం అందించే భృతిని కూడా వారికి అందించలేదన్నారు. మత్స్యకారులు అందరికీ గుర్తింపు కార్డులు అందించి ప్రభుత్వం నుంచి వారికి అందవలసిన బెన్ఫిట్‌లను వారికి త్వరగా అందించాలని కోరారు. అనంతరం వారు ఎదుర్కొనే పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంట టిడిపి నాయకులు పిక్కి నారాయణ, జంగిలి రాములు ఉన్నారు.

వైసీపీ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా

వసంతరావు

ప్రజాశక్తి-కొండపి

వైసీపీ కొండపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా కొండపి గ్రామానికి చెందిన యామవరపు వీర వసంతరావును నియమించారు. బీసీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన యామవరపు వీర వసంతరావుని కొండపిలోని వైసీపీ కార్యాలయంలో శాలువా, బొకేతో ఘనంగా మండల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండపి మండల సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, దివి శ్రీనివాసరావు, కోటపాటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్టరీ పరిశీలన

ప్రజాశక్తి-మేదరమెట్ల: మెదరమెట్ల, తమవరం రోడ్డులోని సింథైడ్ ఫ్యాక్టరీని గురువారం చీరాల ఆర్డీవో టి.చంద్రశేఖర్ నాయుడు పరిశీలించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కలెక్టర్‌కు వ్యర్థాల గురించి పెట్టుకున్న ఆర్జీని పరిశీలించటానికి చీరాల ఆర్డీవో ఈ ఫ్యాక్టరీలో తనిఖీలు నిర్వహించారు. స్థానిక గ్రామ ప్రజలతో చర్చించారు. అనంతరం ఫ్యాక్టరీకి దక్షిణాన ఉన్న ఎర్రబాలెం చెరువులోనికి ఫ్యాక్టరీ నుంచి వదులుతున్న నీరు వెళ్లే విషయమై ఆ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. తుది నివేదికను ఉన్నత అధికారులకు సమర్పిస్తామని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి, ఆర్ఐ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ ఉండాలి

ప్రజాశక్తి-రేపల్లె

ప్రతి స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ గర్భిణులకు ఆర్.ఎం.పి ప్రిస్క్రిప్షన్‌తో స్కాన్ చేయకూడదన్నారు. ఎవరైనా పిసిపి ఎన్డిటి యాక్ట్‌కు విరుద్ధంగా చర్యలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో రేపల్లె డీఎస్పీ ఆవల శ్రీనివాసరావు, డాక్టర్ గోశం రావు, డాక్టర్ వసంత వీర రాఘవయ్య, డాక్టర్ సుధాకర్, డాక్టర్ శ్వేత, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ రమేష్, డాక్టర్ షేక్ షాహిన్ పాల్గొన్నారు.

మధ్యాహ్నమైనా తెరుచుకోని సచివాలయం

గ్రామస్తుల ఫిర్యాదుతో పరిశీలించిన ఎంపీడీవో

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని కండ్లగుంట సచివాలయం మధ్యాహ్నం 12 గంటల వరకు తెరుచుకోని సంఘటన గురువారం చోటుచేసుకుంది. సిబ్బంది ఎవరూ రాకపోవడంతో తలుపులు మూసే ఉన్నాయి. ఆ సమమయంలో గ్రామస్తులు వివిధ పనులపై సచివాలయానికి రాగా తలుపులు మూసి ఉండటంతో ఎంపీడీవో వై.మహలక్ష్మికి ఫిర్యాదు చేశారు.

తాళాలు తీయని సచివాలయం

ఎంపీడీవో కండ్లగుంట సచివాలయానికి వెళ్లి పరిశీలించారు. ఆ సమయంలో తలుపులు తెరుచుకోక పోవడం పట్ల ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం సాఫీగా సచివాలయ సిబ్బంది ఒక్కొక్కరు విధులకు హాజరయ్యారు. దీంతో సిబ్బందిపై ఎంపీడీవో మహలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ 10.30 గంటల లోపల విధులకు హాజరు కావాలన్నారు. ఇదేవిదంగా కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పొగాకు క్యూరింగ్‌పై రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలంలోని వర్దినేనిపాలెంలో కొండపి పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పొగాకు రైతులకు ఆకు రేలుచుట, క్యూరింగ్, గ్రేడింగ్‌లపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పొగాకు రైతులు వివిధ యాజమాన్య పద్ధతుల గురించి తెలుసుకోవాలన్నారు. ఆకు రెలిచేటప్పుడు మొక్క క్రింది భాగంలోని ఆకులో గడ్డి, కలుపు మొక్కలు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆకు అల్లే ప్రాంతం, షెడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఏదైనా కారణంతో క్యూరింగు జరిగే సమయంలో అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ

రైతులకు అవగాహన కల్పిస్తున్న సునీల్ కుమార్

కార్యక్రమంలో ఐటీసీ కంపెనీ మేనేజరు వెంకటరావు, పోలిశెట్టి కంపెనీ మేనేజరు రామాంజనేయులు, ఆర్.సాగర్ బాబు, క్షేత్రాధికారి, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ శ్రీనివాసరావు

కృత్రిమ మేధపై ప్రత్యేక సెమినార్

ప్రజాశక్తి-ఇంకొల్లు

కృత్రిమ మేధపై గురువారం ఇంకొల్లు రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్‌లో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టెస్లా హౌస్ ఫౌండర్ ఆఫ్ సీఈవో ప్రొఫెసర్ తుమ్మల శ్రీనివాసరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేణుగోపాల్, యలమంచిలి రైలా, రీజినల్ చైర్మన్ ఇవి గిరీష్ బాబు పాల్గొన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాల కార్యక్రమానికి స్పాన్సర్స్‌గా నిలిచారు. రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ ఇంకొల్లు ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, సెక్రటరీ చుండి సాంబశివరావు, యూత్ సర్వీస్ డైరెక్టర్ మస్తాన్ రావు మాట్లాడుతూ పిల్లలలో జ్ఞానాన్వేషణ పెంచే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్‌ను ప్రశంసించారు.

మిర్చి రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని పోతవరంలో మిరప సాగు చేసిన రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శి ఉద్యాన పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎం.రవీంద్రబాబు మాట్లాడుతూ మిరపలో చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ, తెగుళ్ళు వాటి నివారణ యాజమాన్యం, పురుగు మందుల పిచికారీ విధానాలు, కాయ కోత అనంతర యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. మిరపలో ప్రస్తుతం తామర పురుగు ఉధృతి అధికంగా ఉందని ఈ పురుగు ఉధృతి ఉన్నప్పుడు ఆకులు ఎర్రగా మారడం, మొక్కల పెరుగుదల తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఉద్యానవన శాఖ అధికారి ప్రత్యూష మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా పలు రాయితీలు రైతులకు అందుబాటులో ఉన్నాయని అందరూ వినియోగించుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి పి.వెంకట్రావు మాట్లాడుతూ రైతులందరూ సాగు చేసిన పంటలను ఈ-పంటలో నమోదు చేసుకోవాలన్నారు. ఈకెవైసి కూడా చేయించుకోవాలని తెలిపారు.

విద్యార్థులకు చెక్కులు అందజేస్తున్న దృశ్యం

ట్రావెలింగ్ అలవెన్స్ మంజూరు

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ట్రావెలింగ్ అలవెన్స్ కింద రూ.33 వేలు మంజూరైనవని, వాటిని చెక్కుల రూపంలో పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీదేవి తెలిపారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు చెక్కులు అందజేశారు. పాఠశాల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా దివ్యాంగ విద్యార్థులకు ట్రావెలింగ్ అలవెన్స్ మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా లక్ష రూపాయలుతో ర్యాంపులు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి వచ్చినట్లు తెలిపారు. పాఠశాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు బాలాజీ నేతృత్వంలో విద్యార్థులకు మంచి తోడ్పాటు విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది డి.సాయి కిషోర్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ బాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

ఆర్డీవో రామలక్ష్మి

ప్రజాశక్తి-రేపల్లె

మాట్లాడుతున్న ఆర్డీవో రామలక్ష్మి

ఈనెల 27వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. గురువారం రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో పోలీస్, రెవెన్యూ ఇతర ప్రభుత్వ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రేపల్లె డివిజన్‌లో 23 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ స్టేషన్లు పరిశీలించి పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సమావేశంలో రేపల్లె డీఎస్పీ ఆవల శ్రీనివాసరావు, ఏఈఆర్‌వోలు, సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-చీరాల

ఎన్టీఆర్ విగ్రహం నిర్మాణ భూమిపూజకు టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకే బొనిగల జైసన్ బాబు హాజరయ్యారని, ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేసిన టిడిపి నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని వైసీపీ పట్టణ అధ్యక్షులు యాతం మేరిబాబు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు వాసిమళ్ల వాసు డిమాండ్ చేశారు. గురువారం రామకృష్ణపురంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ హోదాలో పట్టణ ప్రథమ పౌరుడిగా ఉన్న జంజనం శ్రీనివాసరావుని కౌన్సిల్లో అవమాన పరచారన్నారు. జైసన్ బాబుని అవమానించడం అంటే ఎస్సీస సామాజిక వర్గం అంతటిని అవమానించినట్లు తాము భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గవిని శ్రీనివాసరావు, తేళ్ల రాంబాబు, సంగుల జాన్ చిరంజీవి, రమణారెడ్డి, ఉమ్మిట్టి శివ, షేక్ అల్లా భక్షు పాల్గొన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-చీరాల

కేన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఐ.బాబురావు అన్నారు. కేన్సర్ డే సందర్భంగా పట్టణంలోనే స్థానిక వైఏ ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేన్సర్‌కు దారి తీసే ప్లాస్టిక్, స్మోకింగ్, ఆల్కహాల్, ఖైనీ, గుట్కా వంటి వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మురళి, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు సుభాషిని, రూప, నళిని, విద్యార్థినిలు పాల్గొన్నారు.

భూమిని సర్వే చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

భూమి ఇప్పించాలని దళితుల వినతి

ప్రజాశక్తి - కురిచేడు

తాము సాగు చేసిన భూమిని తమకు ఇప్పించాలని కోరుతూ మండలంలోని కల్లూరు గ్రామ దళితులు తహశీల్దారు రజని కుమారిని కోరారు. గ్రామ సర్వేనెంబర్ 272లో 439 ఎకరాలు భూమి ఉన్నది. అందులో 54 ఎకరాలు ఆ గ్రామ దళితులు సాగు చేసుకుంటున్నారు. ఆ భూమిని సాగుదారులకు తెలియకుండా కొంత మంది దళారులు వేరే వ్యక్తులకు అమ్మారని, దీనితో సాగు చేసుకుంటున్న దళితులు తహశీల్దారును కలిసి తమ భూమిని తమకు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్పందించిన తహశీల్దారు సర్వేర్, మరి కొంత మంది రెవెన్యూ సిబ్బందిని సర్వేకు పంపించారు. నిజ నిజాలు చెప్పాలని కోరారు. దళితులు మాత్రం తాము సాగు చేసుకుంటున్న భూమిని తమకు ఇప్పించాలని కోరుతున్నారు.

హాస్టళ్లకు క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మానాయక్ తెలిపారు. జిల్లాలోని ఏడు సహాయ సాంఘిక సంక్షేమ కార్యాలయాల పరిధిలోని 75హాస్టళ్లకు క్రీడా సామాగ్రితో పాటు 1286 ట్రంకు బాక్సులను పంపిణీ చేశామన్నారు. వసతి గహాల్లో అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడల్లో మంచి ప్రావీణ్యం, ప్రోత్సాహం అందించే దిశగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి సంక్షేమ హాస్టల్‌కు సంబంధించి టెన్నికాట్ రింగ్స్ 10, చెస్ బోర్డులు 5, క్యారం బోర్డ్ రెండు, షటిల్ కాక్స్ (6) ప్యాకెట్లు 4, షటిల్ బాల్స్ నాలుగు, షటిల్ నెట్స్ 2, స్కిప్పింగ్ రోప్ ఒకటి (బాలికలు), జావలిన్ బాంబు ఒకటి, షార్ట్ పుట్‌బాల్ ఒకటి చొప్పున జిల్లాలోని ఏడు సహాయ సంక్షేమ శాఖ కార్యాలయాలకు చేర్చినట్లు తెలిపారు. ప్రతి హాస్టల్ సంక్షేమ శాఖ అధికారి వారికి కేటాయించిన క్రీడా సామాగ్రి, ట్రంక్ బాక్సులను సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ద్వారా పొందాలని సూచించారు.

ఖబరస్తాన్ స్థలాన్ని వారికే ఇవ్వాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గత ప్రభుత్వ హయాంలో ముస్లింలకు కేటాయించిన ఖబరస్థాన్ స్థలాన్ని ముస్లింలకే కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. ముస్లింల ఖబరస్తాన్ కోసం దశరాజుపల్లి రోడ్డులో రెండెకరాల స్థలాన్ని కేటాయించిందని అన్నారు. అందులో భాగంగా ఒంగోలు నగర కౌన్సిల్ సమావేశంలో కూడా తీర్మానం చేశారని అన్నారు. శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావు ఆ స్థలాన్ని ముస్లింలకు దక్కకుండా పార్కుగా రూపొందిం చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. ఒంగోలు నగరంలో 35వేల మందికిపైగా ముస్లింలు నివసిస్తున్నారని, ఈపాటికి వారికి కొత్తపట్నం రోడ్ లో ఫ్లైఓవర్ కింద ఇచ్చిన రెండు ఎకరాల ఖబరస్థాన్ స్థలం సరిపోక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దామచర్ల స్పందించి ముస్లింలకు కేటాయించిన రెండెకరాల ఖబరస్థాన్ స్థలాన్ని వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పామూరు

మండలంలోని వగ్గంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై ఎపి39 ఎస్‌వై 5028 నెంబర్ గల బైకుపైగల వ్యక్తి రాగి మల్లిఖార్జున (23) పామూరు నుండి కనిగిరి వైపు వెళ్తున్నాడు. సాయంత్రం సుమారు 6.50సమయంలో ముందు వెళ్తున్న తాటాకుల రిక్షాను తగులుకుంటూ కనిగిరి నుండి పామూరుకు వస్తున్న టాటా మ్యాజిక్ ఆటోను ఢీకొని రోడ్డుపై పడిపోయాడు. టాటా మ్యాజిక్ ఆటో మృతుడికి తలకు తగిలి బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుల సమాచార మేరకు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు నెల్లూరు జిల్లా ఎస్‌ఆర్ పురం మండలం నెమలిదిన్నె గ్రామవాసిగా గుర్తించారు.

ఎకెయుకు నిధులు మంజూరు పట్ల హర్షం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆంధ్ర కేసరి యూనివర్శిటీ శాశ్వత భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్‌ను బుధవారం స్వయంగా కలిసి విజ్ఞప్తి చేయడం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అభివృద్ధికి శుభ పరిణామమని ఎకె యూనివర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎకెయు ప్రాంగణంలో మాట్లాడుతూ గత రెండేళ్ల నాడు ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి తరగతుల నిర్వహణ కోసం అవసరమైన భవనాలు, విద్యార్థుల సౌకర్యార్థం వసతి గహాలు, ఇతర వనరుల ఏర్పాటు ఆవశ్యకత గురించి ఎకె యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, తదితరులు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట

ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం

శ్రీనివాసులురెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, బిఎన్ విజయ్ కుమార్ దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. ఈ విషయంపై మంత్రి లోకేష్ బాబుకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రత్యేకంగా ఒక వినతి పత్రాన్ని కూడా గతంలో అందజేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎకె యూనివర్శిటీ స్థితి గతులను, వసతులను ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజా ప్రతినిధులు ద్వారా తెలుసుకున్న మంత్రి లోకేష్ బాబు ఇటీవల తన న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర విద్యా శాఖా మంత్రి దేవేంద్ర ప్రధాన్‌ను కలిసి ఎకె యూనివర్శిటీ నందు మౌలిక వసతులు, భవనాల నిర్మాణం కోసం రూ.50కోట్ల నిధులను మంజూరు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఎకె యూనివర్శిటీ అభివృద్ధి కోసం నిధుల మంజూరుకు ఎదురు చూస్తున్న తమకు ఈ సమాచారం ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపా. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు అందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌తో బాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఎకెయు ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబుతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

రూ.2 వేల ప్రీమియంతో రూ.40 లక్షల ప్రమాద బీమా

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

తక్కువ ప్రీమియంతో ఎస్‌బిఐ నూతనంగా వ్యక్తిగత ప్రమాద భీమా కల్పిస్తుందని ఎస్‌బిఐ మార్టూరు బ్రాంచి మేనేజర్ యడవల్లి లెనిన్ బాబు తెలిపారు. మంగళవారం అయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ప్రమాద భీమా పథకంలో ఏడాదికి రూ.2వేలు ప్రీమియం చెల్లిస్తే రూ.40 లక్షల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. ఎస్‌బిఐ ప్రవేశపెట్టిన ప్రమాద భీమా పథకంలో రూ.100 నుంచి రూ.2వేల వరకు భీమా పాలసీలు ఉన్నాయని అన్నారు. వ్యక్తిగత ప్రమాద భీమా పథకంలో వివిధ రకాల స్లాబులు ఉన్నాయని అన్నారు. ఏడాదికి రూ.100 చెల్లించి భీమా చేయించుకున్నవారు ప్రమాదవశాత్తు మరణిస్తే నామినికి రూ.2లక్షల నగదు బ్యాంకు ద్వారా అందజేస్తామని తెలిపారు. ఏడాదికి రూ.200 పాలసీ తీసుకుంటే

లెనిన్‌బాబు, ఎస్‌బిఐ మేనేజరు

రూ.4లక్షలు, రూ.500 పాలసీకి రూ.10లక్షల ప్రమాద భీమా అందిస్తున్నట్లు తెలిపారు. రూ.వెయ్యితో పాలసీ తీసుకుంటే రూ.20 లక్షలు ప్రమాద భీమా వర్తిస్తుందని అన్నారు. ఇటీవల ఎస్‌బిఐ రూ.వెయ్యి పాలసీని విస్తరించి రూ.2వేలకు పెంచిందని తెలిపారు. ఈ పాలసీ తీసుకోవటం ద్వారా ప్రమాద వశాత్తు మరణిస్తే నామినికి రూ.40లక్షలు చెల్లిస్తామని స్పష్టం చేశారు.

ప్రమాద బీమాకు ఎవరు అర్హులు

ఎస్‌బిఐ నూతనంగా తీసుకువచ్చిన ప్రమాద భీమా పథకంలో పాలసీ తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందినవారికి మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. సహజ మరణాలకు, అనారోగ్య కారణాలతో మృతి చెందిన వారికి ఈ పథకం వర్తించదని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, కరెంట్ షాక్, వరదలు, భూకంపాలు, పాము, తేలు కాటు ద్వారా సంభవించే మరణాలకు మాత్రమే ఈ భీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రమాద బీమాలో చేరడానికి 18 నుండి 70 ఏళ్ళ వయసున్న వారు అర్హులని తెలిపారు. ఎస్‌బిఐ ద్వారా ప్రమాద భీమా చేసుకున్నవారు మరణించిన 90 రోజుల లోపు నామిని ఆ బ్యాంకు శాఖలో వివరాలను తెలియజేయాలని అన్నారు. ఘటన జరిగిన 180 రోజుల లోపు సంబంధిత పత్రాలన్నీ సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఒక వేళా పాలసీదారుడు ఈ ప్రమాద బీమాను రద్దు చేసుకోవాలని భావిస్తే రాతపూర్వక నోటీసు ఆయా బ్యాంకు శాఖలో అందిస్తే 15 రోజుల్లో పాలసీని రద్దు చేస్తామన్నారు. భీమా చేయించాలను కున్నవారు తమ సమీపంలోని ఎస్‌బిఐ శాఖలో సంప్రదిస్తే సిబ్బంది వివరాలు తెలియజేస్తారని, లేక తమ సెల్ ఫోన్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎస్‌బిఐ యోనో యాప్ ద్వారా సులువుగా పాలసీని తీసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశం కేవలం ఎస్‌బిఐ ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.

నాణ్యమైన పొగాకు ఉత్పత్తికి మెళకువలు పాటించాలి

టొబాకో బోర్డు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

బేరన్ వద్ద పొగాకు నాణ్యత పరిశీలిస్తున్న ఆర్ఎం ఎం లక్ష్మణరావు

నాణ్యమైన పొగాకు దిగుబడి రాబట్టేందుకు రైతులు సరైన మెళకువలు పాటించాలని టొబాకో బోర్డు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు సూచించారు. ఒంగోలు ప్లాట్ ఫారం పరిధిలోని పలు పొగాకు బ్యారన్లను ఆయన సందర్శించారు. పొగాకు క్యూరింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్‌లో పాటించాల్సిన మెళకువలు రైతులకు సూచించారు. క్యూరింగ్ ప్రక్రియలో రైతులు 'ధర్మా మీటర్' వినియోగించి నిర్దిష్టమైన టెంపరేచర్ వద్ద క్యూరింగ్ జరిగేలా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. సాధారణంగా బ్యారెన్ల క్యూరింగ్ సిబ్బంది 'ధర్మామీటర్' వినియోగించకుండానే సాధారణ పద్ధతుల్లో క్యూరింగ్ ప్రక్రియ చేపట్టడం వల్ల పొగాకు నాణ్యత తగ్గిపోతుందన్నారు. దీనివల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. 'గ్రేడింగ్' ప్రక్రియలోనూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 'ఎరుపు రంగు' ఆకును ఎట్టి పరిస్థితుల్లోను హైగ్రేడ్ పొగాకులో కలపకూడదన్నారు. 'ప్యాకింగ్' చేసేటప్పుడు తగు పాళ్లలో తేమశాతం ఉండేలా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అన్య పదార్థాలు (పొగాకేతర పదార్థాలు) లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పురికొస, అగ్గి పుల్లలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, న్యూస్ పేపర్లు, ఇతర చెత్త వంటివి లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పొగాకేతర పదార్థాలు ప్యాకింగ్‌లో వస్తే 'నోబిడ్' ప్రకటించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా మైనంపాడు, మడనూరు వంటి ప్రాంతాల్లోని నల్లరేగడి భూముల్లో 'మల్లె' విస్తతంగా వ్యాప్తి చెందిందని తెలిపారు. రైతులు తక్షణం 'మల్లెను' తొలగించి ధ్వంసం చేయాలని సూచించారు. గతం కంటే ఈ ఏడాది అధిక విస్తీర్ణంలో పొగాకు సాగైందని పేర్కొన్నారు. ప్రకాశం రీజియన్ పరిధిలో 24,375 బ్యారెన్లు కాగా 2900 మంది రైతులు రిజిస్టర్ అయ్యారని, గత ఏడాది 74వేల హెక్టార్లలో పొగాకు సాగైనట్లు తెలిపారు. గత సంవత్సరం ఉత్పత్తి పెరగడంతో పాటు గణనీయంగా ఆదాయం వచ్చిందని, దీంతో ఈ ఏడాది విస్తతంగా సాగు చేశారని తెలిపారు. ఏటా సాగు చేసే సెనగ, మిర్చి స్థానంలో పొగాకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 88,200 హెక్టార్లలో పొగాకు సాగు చేశారన్నారు. ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు, గత ఏడాది లభించిన దిగుబడి ఆదాయ ప్రభావంతో మిర్చి, సెనగ రైతులు సైతం పొగాకు వైపు మళ్లారని పేర్కొన్నారు. రైతాంగం నష్టపోకుండా ఉండేందుకు పొగాకు క్యూరింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ ప్రక్రియలో సరైన పద్ధతిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. లేకుంటే నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల సంఘం ప్రతినిధులు

పార్లమెంటు వద్ద ధర్నా జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-దర్శి

ఈ నెల 11న ఢిల్లీలోని పార్లమెంటు వద్ద రామ్‌లీలా మైదానంలో ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎల్ఐసి ఏఒఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా అధ్యక్షుడు ఆర్ రామకోటిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎల్ఐసి అనుబంధ కార్యాలయం వద్ద చలో ఢిల్లీ గోడపత్రికలను ఎల్ఐసి ఏఒఐ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఎల్ఐసిలో తెచ్చిన సంస్కరణలను తిరిగి వెనుకకు తీసుకోవాలన్నారు. నూతనంగా 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను వెంటనే రద్దు చేయాలన్నారు. రూ.2లక్షలుతో ప్రవేశపెట్టిన పాలసీలను కాకుండా రూ.లక్ష పాలసీలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాత కమిషన్ అమలు చేయాలన్నారు. పాలసీదారులకు జీఎస్టీ ఎత్తివేయాలన్నారు. సమావేశానికి బ్రాంచి కార్యదర్శి ఎస్‌కె కాలేబాషా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు బోడపాటి హనుమంతరావు, సిఐటియు డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, నాగేశ్వరరావు, ఏజెంట్లు పిచ్చయ్య, ఎ బిక్షాలరెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

విలీనం పేరుతో పాఠశాల మూసివేతకు యత్నం

- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

ప్రజాశక్తి -యద్దనపూడి

యద్దనపూడి మండలం అనంతవరం ఎస్‌సికాలనీలోని ప్రాథమిక పాఠశాల (ఎఎ)ను విలీనం పేరుతో మూసి వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ పాఠశాలను 1931లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే నేటి ప్రభుత్వాలు పేదలు, దళితులను విద్యకు దూరం చేసే విధంగా పాఠశాలను మూసివేసే ప్రయత్నాలు చేస్తున్నాయని ఎస్‌సి కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 94 సంవత్సరాలు క్రితం ఏర్పాటు చేసిన పాఠశాలను విలీనం చేయవద్దని వారు కోరుతున్నారు. తమ నివాస ప్రాంతంలోని పాఠశాలను సుమారు కిలోమీటర్ దూరంలోని (హెచ్ఇ) స్కూల్‌లో విలీనం చేస్తామని అధికారులు చెబుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో సుమారు 38 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. హెచ్ఇ స్కూల్‌లో 22 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఎక్కడైనా తక్కువ పిల్లలు ఉన్న స్కూల్‌ను ఎక్కువ పిల్లలు ఉన్న స్కూల్‌లో విలీనం చేస్తారని, ఇక్కడ మాత్రం ఎక్కువ పిల్లలు ఉన్న స్కూల్‌ను తక్కువ మంది పిల్లలు ఉన్న స్కూల్ విలీనం చేయడం అన్యాయమని కాలనీవాసులు చెబుతున్నారు. తామంతా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. తాము పనులకు వెళ్లేలోపే తమ పిల్లలను సిద్ధం చేసి స్కూల్ కు పంపేవారమని తెలిపారు. ఎఎ పాఠశాలలను హెచ్ఇ పాఠశాలలో విలీనం చేస్తే తమ పిల్లలు కిలో మీటరు దూరం వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ఆ స్కూల్‌కు వెళ్లాంటే తారు రోడ్డు దాటాల్సి ఉందన్నారు. రోడ్డుపై బస్సులు, ట్రిపర్లు, ట్రాక్టరు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయని తెలిపారు. చిన్న పిల్లలను అంత దూరం ఎలా పంపాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యావంతులు, సామాజిక వేత్తలు, మానసిక వైద్య నిపుణులు ఆలోచన చేసి స్కూల్స్ ఏర్పాటు చేసే విధానం గతంలో ఉందన్నారు. ఆవిధంగానే తమ కాలనీలోని స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో మూడు ప్రాథమిక పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. ఆర్థికస్థితి బాగున్న వారు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలు పంపుతున్నట్లు తెలిపారు. దళితులు, పేదలు మాత్రమే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లో చదిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే సాకుతో ఈపాటికే పివిఎస్ స్కూల్‌ను మూసి వేసినట్లు తెలిపారు. ఇప్పుడు ఎఎ స్కూల్‌ను విలీనం చేస్తామని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ స్కూల్‌ను విలీనం చేసే తమ పిల్లలు విద్యకు దూరం అయ్యే పరిస్థితి ఉందన్నారు.

తల్లిదండ్రుల్లో ఆందోళన

టి. సుభాష్,పంచాయతీ వార్డు మెంబర్

తమ పిల్లలను గ్రామానికి దూరంగా ఉన్న స్కూల్‌కు పంపేందుకు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రహదారిపై వెళ్లేటప్పుడు ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలను విలీనం చేస్తే తాము పనులు మానుకొని పిల్లలను పాఠశాలకు పంపిపాల్సి వస్తుందని వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎఎ స్కూల్‌ను విలీనం చేసే ప్రయత్నం విరమించుకోవాలి.

పాఠశాలను విలీనం చేయొద్దు

బత్తుల హనుమంతరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు

అనంతవరం ఎస్‌సి కాలనీ లోని ప్రాథమిక పాఠశాల (ఎఎ)ను విలీనం చేసే విద్యార్థులకు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉంది. ఎస్‌సిలకు అందుబాటులో ఉన్న పాఠశాలను విలీనం చేయొద్దు.స్కూల్‌ను విలీనం చేస్తే పేదలు విద్యకు దూరం అవుతారు. విలీనం చేసే ప్రయత్నం మానుకోవాలి.

విద్యార్థులకు ఇక్కట్లు తప్పవు

సాతులూరి కోటయ్య, గ్రామస్తుడు

నావయస్సు 80 సంవత్సరాలు ఉన్నాయి. స్థానిక ప్రాథమిక పాఠశాల (ఎఎ)లో చదువుకున్నాను. నాలాగే అనేక మంది ఈ పాఠశాలలోనే చదువుకున్నారు. ఇప్పుడు ఈ పాఠశాలను విలీనం చేస్తే విద్యార్థులకు ఇక్కట్లు తప్పవు. వారు చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉంది. సాతులూరి ఇంటి పేరు వారు రూ.1.50 లక్షల ఖర్చు పాఠశాలలో గ్రిల్స్, ఇనుప రేకులు, చెప్పుల స్టాండ్ ఏర్పాటు చేశారు. చిన్న చిన్న మరమ్మతులు చేయించారు. పాఠశాల అభివృద్ధికి ఎస్‌సిలు సైతం తమ వంతు సహకారం అందిస్తున్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ప్రజాశక్తి-చిన్నగంజాం : చిన్నగంజాం తహశీల్దారు జి. ప్రభాకరరావు ఉత్తమ తహశీల్దారుగా ఎంపికయ్యారు. గత నెల 26న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. అందులో భాగంగా ఎపి ఎస్‌సి,ఎస్‌టి, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతను శాలువ, బొకేతో గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్ బాబు, ప్రకాశం జిల్లా, బాపట్ల జిల్లా అధ్యక్షులు జగన్నాథం యోహాను, విస్తర్ల వెంకట సుబ్బారావు, సభ్యులు, మదర్సా ప్రిన్సిపల్ సయ్యద్ హుస్సేన్, అద్దంకిలోని చైతన్య బధిరుల పాఠశాల చైర్మన్ పూనూరి ఆరోగ్యం, పాఠశాల ప్రిన్సిపల్ పెద్దినేని సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల : భావపురి సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో యాచకులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. బాపట్లలోని చీలు రోడ్డు, సాయిబాబా గుడి, వెంకటేశ్వర స్వామి గుడి, భవ నారాయణస్వామి గుడి, శివాలయం ప్రాంతాల్లో యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భావపురి సీనియర్స్ సిటిజన్స్ అధ్యక్షుడు కె. శ్రీహరి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తాము వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గండూరి వీరబ్రహ్మం, కార్యదర్శి కష్టారావు, కోశాధికారి బి.వెంకటేశ్వర్లు, కోటి సుబ్బారావు, కె.కాళిదాసు, శ్రీనివాస్, ఎంఎల్‌వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హౌస్ హోల్డ్ సర్వేపై సమీక్ష

ప్రజాశక్తి -యద్దనపూడి

మండలపరిధిలోని యనమదల గ్రామ సచివాలయంలో ఎంపిడిఒ లక్ష్మీనారాయణ అధ్యక్షతన పిఎంజెవై హౌస్ హోల్డ్ సర్వే మరియు ఐహెచ్‌హెచ్‌ఎల్‌పై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే సర్వే నిర్వహించారు. వేసవిలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం చింతపల్లిపాడు చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను వేరే చోటకు తరలించొద్దని తల్లిదండ్రుల ఆందోళన

ప్రజాశక్తి-వేమూరు

ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల్లో కొందరిని ఇతర పాఠశాలకు తరలిస్తే భవిష్యత్తులో పాఠశాల మూసివేత దశకు చేరుతుందని,తరలింపును తక్షణమే నిలిపివేయాలని కోరుతూ మండలపరిధిలోని జంపని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు 27 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి ఇద్దరు ఉపాధ్యాయులు విద్యను బోధన చేస్తున్నట్లు తెలిపారు. అయితే మూడవ తరగతి నుంచి 5వ తరగతి వరకు సుమారు 20 మంది విద్యార్థులను సమీపంలోని మరో పాఠశాలకు తరలించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇలా జరిగే ఒకటి,రెండు తరగతుల్లో కేవలం ఏడుగురు విద్యార్థులు మాత్రమే ఉంటారని తెలిపారు.ఉపాధ్యాయులు మరో ప్రాంతానికి బదిలీ అయ్యే అవకాశం ఉందన్నారు. ఆందోళన గురించి తెలుసుకున్న విద్యాశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడి ందోళన విరమింపజేశారు. అనంతరం ఎంఇఒ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐదు తరగతులు ఉన్న పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయుల వల్ల నాణ్యమైన విద్య అందటం లేదని భావనతో మూడు నుంచి ఐదు తరగతుల విద్యార్థులను మరో పాఠశాలకు తరలిస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్య అందాలంటే మార్పు చేయక తప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులు

ప్రజాశక్తి - సంతమాగులూరు

నకిలీ విత్తనాల కారణంగా ఇద్దరు రైతులు పోయారు. మండల పరిధిలోని సజ్జాపురం గ్రామానికి చెందిన బండారుపల్లి కోటేశ్వరరావు, దూదిపాళ్ల వెంకటేశ్వర్లు అనే రైతులు షుగర్‌లెస్ ఆర్ఎన్ఆర్ 150-48 రకం వరి విత్తనాలు చెరో ఆరుఎకరాల్లో సాగు చేశారు. ఈ విత్తనాలు ఎకరానికి 30 నుంచి 35 బస్తాల దిగుబడి వస్తుందని ఆశపడి అద్దంకిలోని మేఘన సీడ్స్‌లో విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేశారు. 25 కిలోల విత్తనాల సంచి రూ.1250 వంతున మొత్తం 12 సంచులు కొనుగోలు చేసి 12 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. నాలుగు నెలల పంట కాలానికి గాను నాట్లు వేసిన నెలకే చిన్నచిన్న వరి కంకులు వచ్చాయి. దీంతో తాము మోసపోయినట్లు రైతులు గుర్తించారు. ఈ పరిస్థితుల్లో ఎకరానికి 12 బస్తాల దిగుబడి కూడా వచ్చే అవకాశం లేని వారు తెలిపారు.ఇలాగైతే పెట్టుబడులు

తక్కువ సమయంలోనే వరిపంటలో వస్తున్న కంకులు

కూడా వచ్చే పరిస్థితి లేదని పోతున్నారు. ఇటీవల మండల వ్యవసాయాధికారి లావణ్య తమ పంటను పరిశీలించినట్లు తెలిపారు. నాసిరకం విత్తనాలు విక్రయించిన డీలర్ పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. నాసిరకం విత్తనాలు అమ్మిన అద్దంకి మేఘన సీడ్స్ డీలర్‌పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

'సెయింట్ ఆన్స్'లో వర్క్‌షాపు

ప్రజాశక్తి -వేటపాలెం

ఇంజినీరింగ్ విద్యార్థులు ఆధునిక టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలని సెయింట్ ఆన్స్ కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణారావు తెలిపారు.సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రాజెక్ట్ ప్లానింగ్ సాఫ్ట్‌వేర్ మైక్రోసాఫ్ట్ ప్రాజెక్ట్‌పై గురువారం వర్క్‌షాపు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న వర్క్‌షాపును విద్యార్థులు అవగతం చేసుకోవాలన్నారు .కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు, ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీపై అనుబంధం పెంచుకోవటం వల్ల ఆధునిక పరిశ్రమలలో ఉత్తమంగా రాణించవచ్చని తెలిపారు ఈ వర్క్‌షాపును హైదరాబాదులోని నిక్‌మర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి.

మాట్లాడుతున్న వనమా రామకృష్ణారావు

శ్రీహరి, డీన్ రవీంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి టి.కిరణ్ కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాపులో పాల్గొనడం వల్ల విద్యార్థులు ఆధునిక టెక్నాలజిలపై అవగాహన పెంచుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ జి విజయ్ కుమార్, విద్యార్థులు తదితరలు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని బలోపేతం చేయాలి : డిపిఎం

ప్ర జాశక్తి - పర్చూరు : రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని బలోపేతం చేయాలని డిపిఎం రవీంద్ర తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య సభ్యులు, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ , పీజీ సభ్యులు, విఒఎలతో గురువారం సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఎపిఎం రామకష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డిపిఎం రవీంద్ర మాట్లాడుతూ మండల స్థాయిలో రైతు ఉత్పత్తి దారుల సంఘం తరపున యాక్టివిటీ పెట్టాలన్నారు. బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం ప్రతి నెలా ఏర్పాటు చేసి రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరిగే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం చిన్నయ్య , ఎల్‌హెచ్ ఎపిఎం రవి కుమార్, బోడ్డు ఆఫ్ డైరెక్టర్స్ సభ్యులు, పీజీ సభ్యులు, విఒఎలులు , సిసిలు ప్రమీల, శ్రీనివాసులు,విజయ్ కుమార్,నరసింహారావు పాల్గొన్నారు

ఆక్వా చెరువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి

ప్రజాశక్తి - కర్లపాలెం ఆక్వా రైతులు తమ చెరువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణ కిషోర్ తెలిపారు. స్థానిక వాసవీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఆక్వా చెరువులకు ఇన్సూరెన్స్‌పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకిశోర్ మాట్లాడుతూ వరదలు, ప్రకతి వైపరీత్యాలు ,కాలుష్యం వల్ల రొయ్యలు చనిపోయి రైతులు నష్టాల బారిన పడుతుంటారని తెలిపారు. నష్టాలను అధికమించేందుకు రైతులు ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, ఆక్వా రైతులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

ప్రజాశక్తి - పంగులూరు : సమస్యలతో వచ్చిన మహిళలకు సత్వరమే న్యాయం జరిగేలా పోలీసుస్టేషన్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు రేణింగవరం ఎస్ బి. వినోద్ బాబు తెలిపారు. ఎస్ఐ గురువారం విలేకర్లతో మాట్లాడారు. ఎస్పి ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళలకు అన్యాయం జరిగితే ఈ డెస్క్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన మహిళలకు తక్షణమే న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

గ్రానైట్ వ్యాపారులతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

గ్రానైట్ రంగ సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రానైట్ రంగంలో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. మంత్రి గొట్టిపాటితో గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం భేటీ అయ్యారు. గ్రానైట్ వ్యాపారానికి సంబంధించి పలు సమస్యలను మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకొచ్చారు. కూలీల కొరత, తగ్గిన ఎగుమతులు, గిట్టుబాటు ధర లేకపోడం వంటి పలు అంశాలపై చర్చించారు. అందరికీ ఉపయుక్తంగా మరింత పారదర్శకంగా పారిశ్రామిక విధానం అమలు చేయాలని గ్రానైట్ రంగ ప్రతినిధులు మంత్రిని కోరారు. గ్రానైట్ పరిశ్రమకు సంబంధించి విద్యుత్‌తో పాటు వివిధ రకాల పారిశ్రామిక రాయితీలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. తన దృష్టికి తెచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

రోగులకు సత్వర సేవలందించండి

- నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు
- అధికారులకు డిఎంహెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సదరం క్యాంపునకు వచ్చే రోగులకు సత్వర సేవలందించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆదేశించారు. గురువారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సదరం క్యాంపును డిసిహెచ్ఎస్ డాక్టర్ సూరిబాబుతో కలసి డిఎంహెచ్ఒ పరిశీలించారు. సదరం క్యాంపు జరిగే సైకియాట్రీ, ఎముకలు, కీళ్ళ విభాగాన్ని వారు పరిశీలించారు. క్యాంపునకు వచ్చే రోగులకు అందుతున్న వైద్యసేవలు, సదుపాయాలను విచారించి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ

ఏర్పాట్లపై చర్చిస్తున్న వైద్యాధికారులు

మాట్లాడుతూ రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించి సత్వర వైద్యసేవలు అందించాలన్నారు. క్యాంపునకు వచ్చు రోగులకు అందించే సేవలలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలని ఆదేశించారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ఎఒ డాక్టర్ మాధవీలత, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాల పెంపు కోసమే 'పి-4'

చీఫ్ సెక్రటరీ విజయానంద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకే జీరో పావర్టీ పి-4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. పేదరికాన్ని రాష్ట్రంలో సమూలంగా నిర్మూలించాలనే దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని చెప్పారు. జీరో పావర్టీ పి-4 విధానానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పనిచేయనుందన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐలు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు, వివిధ రంగాలలో నిపుణులను భాగస్వామ్యం చేయడం, వారి నైపుణ్యం,

వీక్షణ సమావేశంలో కలెక్టర్, జేసీ

వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి ప్రశ్నపత్రం ద్వారా సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించే సర్వేలో పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంతో మార్గదర్శకాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని వివరించారు. సమావేశంలో జేసీ ప్రఖర్ జైన్, సిపిఒ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన బూచేపల్లి

తాడేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లాపరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి..

- ప్రజాశక్తి, ఒంగోలు

నేడు విచారణకు రానున్న ఆర్జీవీ

రూరల్ సిఐ ఎదుట హాజరుకానున్న వర్మ

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం, మద్దిపాడు

సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టిన కేసులో ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ (ఆర్జీవి) శుక్రవారం ఒంగోలు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సిఐ శ్రీకాంత్ ముందు విచారణకు హాజరుకానున్నారు. ఎన్నికలకు ముందు 'వ్యూహం' సినిమా ప్రమోషన్ సమయంలో రాంగోపాల్‌వర్మ ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడారని, ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని నవంబర్ 10న మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో బెయిల్ కోసం వర్మ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు చుక్కెదురైంది. నవంబర్ 19న విచారణకు హాజరుకావాల్సి ఉండగా తనకు వారం రోజులు సమయం కావాలంటూ వర్మ తరపు లాయర్ ఒంగోలులోని రూరల్ సిఐ శ్రీకాంత్‌ని కలిసి విన్నవించగా 25న హాజరు కావాలంటూ మరోసారి పోలీసులు నోటీసులు జారీ చేశారు. గడువు ముగిసినా విచారణకు హాజరు కాకపోవడంతో అరెస్టు చేసేందుకు జిల్లా నుండి పోలీసులు హైదరాబాద్‌కు వెళ్ళగా పరారీలో ఉన్నాడు. మరలా ఈ నెల 7వ తేదీ విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు జారీ చేయగా విచారణ నిమిత్తం రాంగోపాల్‌వర్మ శుక్రవారంనాడు ఒంగోలుకు విచారణ నిమిత్తం హాజరుకానున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

చీమకుర్తిలో రూ.5 కోట్ల పెండింగ్ బకాయిలు

విద్యుత్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలో రూ.5 కోట్ల విద్యుత్తు పెండింగ్ బకాయిలు ఉన్నట్లు విద్యుత్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశపు హాలులో జరిగిన విద్యుత్ అధికారుల రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ విద్యుత్ బకాయిలు, విద్యుత్ డిమాండ్ అధిగమించడం, పీఎం సూర్యఘర్ సోలార్ పథకాలపై ఆయన సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సర్వీసెస్, మున్సిపల్, పంచాయతీ లకు సంబంధించి పెండింగ్ బకాయిలు త్వరితగతిన వసూలు చేయాలని పేర్కొన్నారు. రాబోయే వేసవికాలం దృష్ట్యా వినియోదారులకు నిరంతరాయంగా విద్యుత్ డిమాండ్‌ను అధిగమించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కొత్త ట్రాన్స్‌ఫారాల ఏర్పాటు పాత కండక్టర్ల మార్పు, కొత్తగా 33 కెవి విద్యుత్తు లైను ఏర్పాటు చేసి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్తు ఈఈ పి.శ్రీనివాసులు, డిఈఈ ఆర్.మోహన్‌రావు, ఏఈ వి.శ్రీనివాసరావు, ఏఈ టి.చంద్రశేఖర రావు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ కె.చిన బాబు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులకు గడువు పెంపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటి

బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకొనే గడువు పెంచినట్లు బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం వెంకటేశ్వరరావు తెలిపారు. బీసీ, ఈబీసీ, కాపు సామాజిక వర్గాల నిరుద్యోగ యువతకు నిర్దేశించిన స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి విధితమే. దరఖాస్తు ప్రక్రియలో తలెత్తిన సమస్యలు, వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థనల మేరకు ఈ నెల 12 వరకు దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రభుత్వం గడువు పెంచినట్లు పేర్కొన్నారు.

కమిషనర్‌కు టిడిపి కౌన్సిలర్ల వినతి

ప్రజాశక్తి-చీరాల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని స్థానిక చీరాల లోని దుగ్గిరాల గోపాల కృష్ణయ్య పార్కు వద్ద ఉత్తరం వైపు ఉన్న కాళీ స్థలం నందు ఏర్పాటు చేయాలని కౌన్సిలర్లు కోరి ఉన్నారని, కోరిన విధంగానే దుగ్గిరాల గోపాల కృష్ణయ్య పార్కు వద్ద నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చీరాల మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్‌కి కలిసి టిడిపి కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మాజీ మంత్రి పాలేటి రామారావు గడియార స్తంభం వద్ద

కమిషనర్ అబ్దుల్ రషీద్‌కు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి కౌన్సిలర్లు

విగ్రహం ఏర్పాటుకు ఆమోదించి పర్మిషన్ ఇచ్చినట్లు వైసిపి కౌన్సిలర్లతో ప్రతిష్ట కార్యక్రమం చేసి వివాదాలకు దారి చేస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, సల్లూరి సత్యానందం, సుబ్బయ్య, రాజశేఖర్ తదితరులు ఉన్నారు

మెరుగైన పోలీసింగ్ సేవలే లక్ష్యం

- ఉమెన్ హెల్ప్ డెస్క్ బోర్డులు ఏర్పాటు చేయాలి
- పోలీస్ అధికారులకు ఎస్పి దామోదర్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజల మన్ననలు పొందుతూ మెరుగైన పోలీసింగ్ సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం పోలీస్ కార్యాలయం నుంచి ఎస్పి జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే మహిళా ఫిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన, ఫిర్యాదుల స్వీకరణ, సత్వర పరిష్కారంపై పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఉమెన్ హెల్ప్ డెస్క్ (మహిళా సహాయక కేంద్రం) బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ కేంద్రం వద్ద మహిళా కానిస్టేబుల్/హెడ్ కానిస్టేబుల్ ఉంచాలన్నారు. వచ్చిన మహిళా ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారిని కూర్చోబెట్టి, మంచినీరు వంటి సదుపాయాలు కల్పించి సమస్యలను సావధానంగా తెలుసుకోవాలన్నారు. వారి ఫిర్యాదులను రిసెప్షన్ రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని, ఆయా ఫిర్యాదులపై వారికి రశీదు కూడా అందజేయాలన్నారు. మహిళలు, పిల్లలపై వచ్చే ఫిర్యాదులపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిసిఆర్‌బి సిఐ దేవప్రభాకర్, డిటిసి సిఐ షమీముల్లా, కమ్యూనికేషన్స్ సిఐ వెంకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల సమస్యలను

తక్షణమే పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు
- సమస్యపై ముఖ్యమంత్రితో చర్చిస్తా: దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు సిటి

మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

కొత్త మార్కెట్ (దామోదరం సంజీవయ్యకు చెందిన కూరగాయలు, చిల్లర వ్యాపారుల సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. చిరువ్యాపారుల ఆందోళన నేపథ్యంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఇచ్చిన హామీ మేరకు గురువారం నాడు స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద సమావేశం నిర్వహించారు. సమావేశంలో వర్తకుల పక్షాన శ్రీనివాసరావు సభలో మాట్లాడారు. సుమారు 20 ఏళ్ల క్రితం కొత్త మార్కెట్ ఏర్పడినప్పుడు పురపాలక సంఘం లాటరీ పద్ధతిన సుమారు 500 మందికి దుకాణాలు కేటాయించిన వైనాన్ని గుర్తు చేశారు. వ్యాపారానికి అనువుగా లేనందున, షాపుల ముందు తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. కోవిడ్ కాలంలో వ్యాపారాలు సవ్యంగా జరగక, పూట గడవక వర్తకులు నష్టాల పాలయ్యారని పేర్కొన్నారు. కోవిడ్ కాలానికి సంబంధించి షాపుల అద్దెల బకాయిలు వడ్డీలతో సహా లక్షల రూపాయలు చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్న అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆకస్మికంగా గత నెల 28న నగరపాలక సంస్థ అధికారులు, పోలీస్ బలగాలతో బలవంతంగా దుకాణదారులను ఖాళీ చేయించడం, వ్యాపారులు కలెక్టరేట్‌ను ముట్టడించడం, అనంతరం శాసనసభ్యుని సంప్రదించిన పరిణామాలను శ్రీనివాసరావు ఎంఎల్ఏ వద్ద ప్రస్తావించారు. ఎంఎల్ఏ ఇచ్చిన హామీ మేరకు సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ఇక్కడ (లోతట్టుగా) నిర్మించిన షాపులు వ్యాపారానికి ఏ మాత్రం అనువుగా లేవన్నారు. వ్యాపారానికి అనువుగా ఉండేలా షాపులను సరిచేయాలని ఎంఎల్ఏని కోరారు. దీనికి శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు స్పందిస్తూ సమస్యలపై ముఖ్యమంత్రితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారులకు మార్కెట్ లోపల షెడ్లు వేయించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తంబి శ్రీనివాసరావు, కే విశ్వసేన్, కోటిలింగారెడ్డి, పలువురు చిల్లర వర్తకులు పాల్గొన్నారు.